

సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
ప్రకాశం
మార్కాపురం
బాపట్ల
గురువారం 12 ఫిబ్రవరి 2026 పేజీలు 8






8 లో...

## పిడుగురాళ్ల - రామాయపట్నం రైల్వేలైనుకు ప్రతిపాదనలు

**దర్శి, అద్దంకి, ఒంగోలు మీదుగా ప్రయాణించేలా మంత్రి గొట్టిపాటి, ఎంపి మాగుంట ప్రయత్నం**





8 లో...

### హుషారుగా అడుగులు..

# అసెంబ్లీలో మన నేతలు

- తొలిరోజు అసెంబ్లీ సమావేశానికి ఎమ్మెల్యేలందరూ హాజరు
- చాలా రోజుల విరామం తర్వాత ప్రారంభమైన బడ్జెట్ సమావేశాలు
- ఉత్సాహంగా హాజరైన జిల్లా మంత్రులు, ప్రజాప్రతినిధులు
- లోకేశ్, మంత్రులతో కలిసి సరదా సంభాషణలు

చాలా రోజుల విరామం తర్వాత ప్రారంభమైన బడ్జెట్ అసెంబ్లీ సమావేశాలు తొలి రోజే ఉత్సాహం, చురుకుదనం, రాజకీయ వేడితో కదిలిపోయాయి. సభా వేదిక మళ్లీ కళకళలాడింది. బడ్జెట్ సమావేశాల ఆరంభంతో అసెంబ్లీ ప్రాంగణం రాజకీయ ఉత్సాహంతో నిండిపోగా, మన జిల్లా నేతలు చురుకుగా పాల్గొని 'జిల్లా ప్రయోజనాలే మా లక్ష్యం' అనే సంకల్పంతో ముందుకు అడుగులు వేశారు. సభా ప్రాంగణంలో ఉదయం నుంచే సందడి నెలకొనగా, మన జిల్లా నేతలు హుషారుగా బడ్జెట్ చర్చల్లో జిల్లా అభివృద్ధి అజెండాను ముందుకు తీసుకెళ్లేందుకు సిద్ధమయ్యారు. తొలిరోజు సభకు జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలు అందరూ సభకు హాజరయ్యారు. లోకేశ్, మంత్రులతో కలిసి సరదా సంభాషణలతో కనిపించారు.

## చరిత్రలో నిలిచేలా పాలక 'బీచ్ ఫెస్టివల్' ఉండాలి

**నిర్వహణ ఏర్పాట్లు పక్కాగా ఉండాలి**

**జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు అధికారులకు దిశానిర్ధేశం**

ఒంగోలు, మేజర్‌న్యూస్ : చరిత్రలో నిలిచిపోయేలా ఈనెల 14, 15వ తేదీల్లో పాకల బీచ్ ఫెస్టివల్ నిర్వహణ ఉండాలని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు స్పష్టం చేశారు. ఈ దిశగా చేస్తున్న ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో బుధవారం ప్రకాశం భవనంలో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించి చర్చించారు. వివిధ శాఖలకు నిర్దిష్టమైన బాధ్యతలు అప్పగించినందున ఆయా అధికారులు ఉదయమే పాకల బీచ్ వద్దకు వెళ్లి తమకు కేటాయించిన స్థలాన్ని పరిశీలించి వచ్చారు. అనంతరం శాఖా పరంగా తీసుకుంటున్న చర్యలను వారు ఈ సమావేశంలో కలెక్టర్‌కు వివరించారు.



ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా విజయవంతంగా నిర్వహించేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు. ఈ సమావేశంలో డిఆర్ఓ బి. చిన ఓబులేసు, బీచ్ ఫెస్టివల్ నిర్వహణ నోడల్ అధికారి అయిన జిల్లా పరిషత్ సిఈఓ చిరంజీవి, సంబంధిత శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



## మహాశివరాత్రికి ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టాలి: ఎమ్మెల్యే ఉగ్ర

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రం మిట్టపాలెం శ్రీనారాయణస్వామి దేవస్థానంలో మహాశివరాత్రి సందర్భంగా జరుగు ఉత్సవాలను అధికారులు సమన్వయంతో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు కల్పించి విజయవంతంగా నిర్వహించాలని ఎమ్మెల్యే, ఒంగోలు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. మంగళవారం రాత్రి నారాయణస్వామి దేవస్థానం ఆవరణలో జరిగిన అధికారుల సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యుత్ నిరంతర పర్యవేక్షణలో ఉండాలని తాగునీరు ఇబ్బందులు లేకుండా చూడాలని ప్రముఖులకు నిర్ణీత సమయంలో దర్శనం కల్పించి భక్తులకు ఇబ్బందులు లేకుండా క్యూలైన్లు ఏర్పాటుచేసి స్వామివారి దర్శన అవకాశం కల్పించాలని వాహన పార్కింగ్, భక్తులకు రవాణా వసతిపై ప్రత్యేకశ్రద్ధ తీసుకోవాలని

మిగతా 6లో



4 లో...

## ప్రభుత్వాసుపత్రుల్లో సకాలంలో వైద్యం అందించాలి: కలెక్టర్ వినోద్‌కుమార్

## శివరాత్రి వేడుకలకు కట్టుదిట్టమైన భద్రత

భక్తులు, ప్రజలకు అసౌకర్యం కలగకుండా బందోబస్తు

ట్రాఫిక్ నియంత్రణ, వాహనాల పార్కింగ్‌పై ప్రత్యేక దృష్టి

ప్రకాశం జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజు

8 లో...



## ప్రభుత్వం స్పందిస్తేనే 'పైసలొచ్చేది'!!

- నిలిచిపోయిన కార్పొరేషన్ నిధులు
- స్టాంప్ డ్యూటీ సుమారు రూ.24 కోట్లు
- బిపిఎస్, ఎల్ఆర్ఎస్‌ల నిధులు మరో రూ. 24 కోట్లు
- సిఎఫ్ఎంఎస్‌లో నిలిచిన ఇంకో రూ.26 కోట్లు
- నిధుల్లేక సతమతమవుతున్న కార్పొరేషన్ అధికారులు
- ప్రభుత్వం స్పందించి నిధులిస్తే అభివృద్ధి పరుగులు



6 లో...

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం | MARKAPURAM మార్కాపురం | BAPATLA బాపట్ల





## ఉచిత వైద్యశిబిరానికి విశేష స్పందన

కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలం నర్రావారిపాలెం గ్రామంలో పెనుయలు మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో ఆశ్రమం హ్యాండ్ ఆఫ్ హోప్ వారి ద్వారా బుధవారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన వచ్చింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆశ్రమం హ్యాండ్ ఆఫ్ హోప్ నిర్వాహకులు జయరాజ్ మాట్లాడుతూ మారుమూల ప్రాంతాల్లో ఉచిత వైద్య సేవలను అవసరమైన వారికి అందించడానికి తామెప్పుడూ ముందుం టామన్నారు. ఈ శిబిరంలో సుమారు 300 మందికి వివిధ రకాలైన వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు కళ్ళజోళ్ళు రక్త పరీక్షలు ,ఎక్సరే , ఈసీజీ వంటివి సేవలు అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పెనుమేలు మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు కాగిత డేవిడ్, డాక్టర్ ప్రదీప్, డాక్టర్ భరత్, డాక్టర్ దుర్గా శ్రీ, ,డాక్టర్ గౌరీ లిఖిత, గ్రామస్తులు నంగు పోలు రెడ్డి ఆరాధ్యుల గోపాలరావు, నర్రా మణికంఠ, యల్లావుల వేణుగోపాల్, మోపిదేవి సుబ్బారావు,యారం దేవుని దాసు తదితరులు పాల్గొన్నారు.




## ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి

అద్దంకి, మేజర్‌న్యూస్: ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని మండల వ్యవసాయాధికారి కొర్రపాటి వెంకటకృష్ణ సూచించారు. మైలవరం మరియు ఉప్పలపాడు గ్రామాలలో నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమం లో భాగంగా వ్యవసాయాధికారి మాట్లాడుతూ రైతులకు గుర్తింపు సంఖ్య లేకపోతే పి ఎం. కిసాన్ మరియు ప్రభుత్వ పథకాలు వర్తించవని తెలిపారు. కావున ప్రతి రైతు నమోదు చేసుకోవాలని సూచించారు. మండల ంలో ఇంకా 2103 మంది రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని తెలిపారు. రైతులు ఈ పంట నమోదు చేసుకోవాలని సూచించారు. శనగ ప్రభుత్వ మద్దతు ధర 5875 రూపాయలు అని, రైతులు మార్క్ ఫెడ్ ద్వారా అమ్ముకోవాలంటే ఈ పంట నమోదు తప్పనిసరి అని తెలిపారు. కార్యక్రమం లో గ్రామ వ్యవసాయ సహాయకులు పవన్ సాయి, ఆత్మ బ్లాక్ టెక్నాలజీ మేనేజర్ శేషారావు, వ్యవసాయ విస్తరణ అధికారి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## వైద్యశాలకు దాతల సహాయం అభినందనీయం

రేపల్లె, మేజర్‌న్యూస్: ప్రభుత్వ వైద్యశాలలో దాతల సహకారంతో రోగులకు కావలసిన పరికరాలను ఏర్పాటు చేయడం అభినందనీయమని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరులు అనగాని శివప్రసాద్ అన్నారు . బుధవారం ప్రభుత్వ వైద్యశాలలో అన్నం మురళి దాతృత్వంతో బ్లూ స్టార్ మినరల్ వాటర్ ఆర్ ఓ ప్లాంట్,కెనరా బ్యాంక్ మేనేజర్ భార్గవ్ సహకారంతో 10 కేజీల సామర్థ్యం కలిగిన ఎల్ జి వాషింగ్ మెషిన్ ను శివప్రసాద్ ప్రారంభించారు అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సమాజంలో పేద బడుగు బలహీన వర్గాలకు అండగా నిలబడి వారి అభ్యున్నతికి కృషి చేయాలని కోరారు ప్రభుత్వ వైద్యశాలలో అవసరమైన పరికరాలను అందిం చడానికి దాతలు ముం దుకు రావాలని కోరారు. అనంతరం దాతలకు, ప్రభుత్వ ఆసుపత్రి సూప రింటెండెంట్ డాక్టు టర్ ధ్వీ గణేష్ ధన్యవాద ములు తెలిపి చిరు సన్మానం చేసారు. ఈ కార్యక్రమంలో హాస్పటల్ అభివృద్ధి కమిటీ సభ్యులు డాక్టర్ మమ్ములనేని రమేష్, కృష్ణా పశ్చిమ డెల్టా నీటి సంఘాల చైర్మన్ పంతాని మురళీధరరావు, వేణు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# రూ.3.60 లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి భట్టిప్రోలు,కొల్లూరు మండలాలకు చెందిన ఇరువురికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే ఆనందబాబు బుధవారం అందించారు.కొల్లూరు మండలం పెదలంక గ్రామానికి చెందిన తోడేటి చారమ్మ భట్టిప్రోలు మండలం రాచూరు గ్రామానికి చెందిన ఆలూరి మరియమ్మ అనారోగ్యంతో ప్రైవేటు వైద్యశాలల్లో చేరారు.వైద్యానికి అవసరమైన ఖర్చుల నిమిత్తం లెటర్ ఆఫ్ క్రెడిట్ చికిత్స కోసం అయినా బిల్లులను వేమూరు నియోజక వర్గ శాసన సభ్యులు నక్కా ఆనంద బాబు వారి రిఫరెన్స్ లెటర్ ద్వారా సీఎం రిలీఫ్ ఫండ్ కార్యాలయానికి పంపించారు.తదుపరి




ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఎల్ ఓ సి రూపం లో తోడేటి చారమ్మ కు రూ 2,04,908 లు ఆలూరి మరియమ్మ కు రూ 1,55,499 లు,మొత్తం రూ 3,60,407 లు మంజూరు చేసి ఉన్నారు. మంజూరు అయిన మొత్తాన్ని వారి కుటుంబ సభ్యులకు ఎల్ ఓ సి రూపం లో మాజీ మంత్రి,వేమూరు శాసనసభ్యులు ఆనంద బాబు బుధవారం బాధితులకు అందించారు.

## మౌలిక వసతుల కల్పనకు ఎమ్మెల్యే ఏలూరి పెద్దపీట

కారంచేడు, మేజర్‌న్యూస్: పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని గ్రామాలలో మౌలిక సదుపాయాల కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తున్నారని కారంచేడు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు అన్నారు. ఈ సందర్భంగా మండల పరిధిలో దగ్గుబాడు గ్రామంలో నూతన



రోడ్ల నిర్మాణానికి బుధవారం శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ. కూటమి ప్రభుత్వంలో రాష్ట్రం ఎన్నడూ లేనివిధంగా అభివృద్ధి ,సంక్షేమంలో దూసుకుపోతుందని అన్నారు. కారంచేడు మండలంలోని అన్ని గ్రా మాలలో సిసి రోడ్ల నిర్మాణం, డ్రైనేజీ కాలువల నిర్మాణం, మరియు పలు అభివృద్ధి కార్యక్ర మా లు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. కార్య క్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షు డు ఎడ్యుకేషన్ బోర్డ్ డైరెక్టర్ తిరుమల శెట్టి శ్రీహరి, ఏపీ ఎస్ ఎస్ సి ఎ డైరెక్టర్ మాలంపా టి సత్యనారాయణ, దగ్గుబాడు టిడిపి నాయ కులు, కార్యకర్తలు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## రూ.36 లక్షలతో ఆరోగ్య కేంద్ర భవన నిర్మాణం

నగరం, మేజర్‌న్యూస్: ఈ ప్రాంతంలోని ప్రజలకు ఆరోగ్యపరంగా సమస్యలు పరిష్కారానికి ఆరోగ్య కేంద్రం ఎంతో ఉపయోగ పడుతుందని మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరుడు శివప్రసాద్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని కారంకివారిపాలెం గ్రామంలో 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.36 లక్షల వ్యయంతో ఆరోగ్య కేంద్ర భవన నిర్మాణానికి శివప్రసాద్ శంఖుస్థాపన గావించారు. ఆయన భూమిపూజ చేసి భవన నిర్మాణ పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో కృష్ణా పశ్చిమ డెల్టా ప్రాజెక్టు కమిటీ చైర్మన్ పంతాని మురళీధరరావు, జనసేన రేపల్లె నియోజక వర్గ పిఓసి మత్తి భాస్కరరావు, మండల తహశీల్దారు నాంచారయ్య, ఎంపీడీఓ బొర్రా శ్రీనివాసరావు, మాజీ ఎంపీపీ విచారపు



వీరయ్య, ఉప సర్పంచ్ ధూళిపూడి సామ్రాజ్యం, తెలుగుదేశం పార్టీ నాయకులు మోర్ల శ్రీనివాసులు, వైవిఎన్ ప్రసాద్, పివి చింతారావు, విచారపు రాఘవయ్య, లుక్కా గుడారంకయ్య, కారంకి ఏడుకొండలు, మోర్ల కిరణ్‌కుమార్, తొల్చూరి గంగరాజు, విచారపు రవీంద్ర, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రుల కన్నీరు తుడవాలంటే లక్ష్యంపై నిలబడాలి

పామూరు, మేజర్‌న్యూస్: తల్లిదండ్రుల కన్నీరు తుడవాలంటే లక్ష్యంపై నిలబడాలని సీఐ మాకినేని శ్రీనివాసరావు విద్యార్థులకు పిలుపు నిచ్చారు. పట్టణంలోని అనిల్ గార్డెన్స్‌లో బుధవారం జరిగిన శ్రీ ఆదిత్య, రత్నం విద్యాసంస్థల ఫేర్వెల్ డే కార్యక్రమం



జరిగింది. శ్రీ ఆదిత్య, రత్నం విద్యా సంస్థల కరస్పాండెంట్ మద్దుల శ్రీనివా సులు ఆధ్వర్య ంలో ఫేర్వెల్ డే వేడుకలు ఘనం గా నిర్వహించారు. విద్యార్థులు, తల్లిదండ్రులు, అధ్యాపకులు హాజరయ్యారు. ఈ సం దర్భంగా సీఐ మాకినేని శ్రీనివాసరావు మాట్లా డుతూ చదువు మార్కుల వరకే పరిమితం కాదని జీవితాన్ని గెలిచే బాటఅన్నారు. అనంతరం శ్రీ ఆదిత్య, రత్నం విద్యాసంస్థల కరస్పాండెంట్ మద్దుల శ్రీనివాసులు సిఐ మాకినేని శ్రీనివాసరావును శాలువాతో సత్కరించి మెమొంటో అందజే శారు. శ్రీ ఆదిత్య, రత్నం విద్యా సంస్థల కరస్పా ండెంట్ మద్దుల శ్రీనివాసులు, పామూరు, సిఎస్ పురం ఎంఈఓ కరుణ కుమా రి, ప్రసాద్, శ్రీ చైతన్య కళాశాల ప్రిన్సిపాల్ నాగ రాజు, డిప్యూటీ ఎంపీడీవో హాజరత్ అలీ, గుత్తి రమణ య్య, గుర్రం వెంకటేశ్వర్లు, విద్యా సంస్థల అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## నేటి సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

పర్చూరు, మేజర్‌న్యూస్: కార్మికులను బానిసలుగా మార్చే నాలుగు లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలని వ్యవసాయ రంగాన్ని రక్షించాలని రైతులకు గిట్టుబాటు ధరలు ఇవ్వాలని, విశాఖ ఉక్కును పరిరక్షించాలని ఉపాధి హామీ పాత చట్టాలని కొనసాగించాలని స్కీం వర్కర్లకు పని భద్రత కల్పించాలని కౌలు రైతులకు భూ యజమానితో నిమిత్తం లేకుండా కౌలు రైతుల కార్డులు ఇవ్వాలని అన్నదాతా సుఖీభవ కౌలు రైతులకు వర్తింపజేయాలని తదితర డిమాండ్లపై జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని రైతు సంఘం ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు బండి శంకరయ్య పీలుపు నిచ్చారు.




## పండిట్ దీనదయాళ్‌కు నివాళులు

పర్చూరు, మేజర్‌న్యూస్:భారతీయ జన సంఘ్ పార్టీ పూర్వ అధ్యక్షులు బిజెపి పార్టీ సిద్ధాంత మైన, ఏకాత్మ మానవతావాదం, అంత్యోదయ, ప్రవచించిన పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ వర్ధంతిని పురస్కరించుకుని, బుధవారం బిజెపి పర్చూరు మండల అధ్యక్షుడు పాల పర్తి గోపీ కృష్ణ నివాళులు అర్పించారు ఈ కార్యక్ర మ ములో ,స్టేట్ కౌన్సిల్ మెంబర్ అడపాల కృష్ణ, జిల్లా సెక్ర టరీ అడపాల లక్ష్మి రాజ్యం, స్టేట్ మైనారిటీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ యస్ కె .అమీన్ బాషా ,జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడు కలవకూరి వీర భశ్వేశ్వర, తదితరులు పాల్గొన్నారు.



## శివరాత్రి విశిష్టత, త్రైత సిద్ధాంతంపై ప్రచారం

కొమరోలు, మేజర్‌న్యూస్: ఈ నెల 15న రాబోయే శివరాత్రి పండుగ పురస్కరించుకుని త్రైతసిద్ధాంతం ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక గిద్దలూరు కమిటి సభ్యుల ఆధ్వర్యంలో బుధవారం కొమరోలు మండలం టౌన్ ప్రశాంతి స్కూల్ ఏరియా, మలికేపల్లి గ్రామాలలో త్రైత సిద్ధాంత భగవద్గీత, అనుబంధ గ్రంధాలు, శివరాత్రి పండుగ విశిష్టతను ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో త్రైతసిద్ధాంతం ప్రబోధ సేవాసమితి హిందూ జ్ఞాన వేదిక గిద్దలూరు కమిటీ అధ్యక్షుడు, సభ్యులు శివకుమార్, సుభాషిణి, స్వాతి, పుల్లమ్మ, పార్వతి, భాగ్యం, లక్ష్మీదేవి, ఖాదర్, శ్రీకాంత్, వెంకటేష్ పాల్గొన్నారు.



## శ్రీ సత్యసాయి అఖండ జ్యోతి దర్శనం

అద్దంకి, మేజర్‌న్యూస్: భగవాన్ శ్రీ సత్యసాయి బాబా దివ్యమైన అనుగ్రహ ఆశీస్సులతో శ్రీ సత్యసాయి సేవా సంస్థలు ఆధ్వర్యంలో భక్తులందరికీ శ్రీ సత్య సాయి అఖండ జ్యోతి దర్శినం కల్పించడం జరుగుతుందని, దానిలో భాగంగా అద్దంకి పట్టణంలో శ్రీ సత్యసాయి అఖండ జ్యోతి దివ్య దర్శనము బుధవారం సాయంత్రం వైభవంగా జరిపించారు. సత్యసాయి సేవా సమితి కన్వీనర్ చిన్న శ్రీహరి రావు నేతృత్వంలో కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో అద్దంకి పుట్టపర్తి సాయిబాబా సమితి సభ్యులు మరియు అద్దంకి పట్టణంలోని భక్తులు అందరూ పాల్గొన్నారు.




## పోలీసుస్టేషన్ సందర్శించిన డిఎస్పీ సాయి ఈశ్వర్ యశ్వంత్

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన సిఎస్‌పురం పోలీసుస్టేషన్‌ను కనిగిరి డిఎస్పీ పి.సాయిఈశ్వర్ యశ్వంత్ మంగళవారం రాత్రి సందర్శించారు. ఈ సందర్భంగా రికార్డులు,ట్యాబుల పనితీరు, స్టేషన్ ఆవరణ పరిశీలించి కేసుల వివరాలను యస్ఐ వెంకటేశ్వరనాయక్ ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం డిఎస్పీ మాట్లాడుతూ ప్రజలు ఇచ్చిన ఫిర్యాదులను పరిశీలించి సక్రమంగా ఉన్నవాటిని వెంటనే పరిష్కరించాలని పోలీసు వ్యవస్థ పట్ల ప్రజలకు నమ్మకం కలిగేలా వ్యవహరించి శాంతిభద్రతల పరిరక్షణకు కృషిచేయాలని సూచించారు. ఈ సందర్భంగా మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకుని మండల ప్రముఖ దేవస్థానాలు మిట్టపాలెం నారాయణస్వామి, భైరవకోనలకు భక్తులు భారీగా తరలివచ్చే అవకాశం ఉన్నందున తగిన జాగ్రత్తలు తీసుకోవాలని యస్ఐకు సూచించారు.

## శ్రీశైలం ఘాట్ రోడ్డులో తప్పిన పెను ప్రమాదం




పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: నంద్యాల డిపోకు చెందిన ఏపీఎస్‌ఆర్టీసీ బస్సు శ్రీశైలం నుండి మహానందికి వెళుతున్న బస్సుకు బ్రేక్ ఫెయిల్ కావడంతో కొండను ఢీకొంది. సమయస్ఫూర్తితో వ్యవహరించి బస్సులో ఉన్న ప్రయాణికుల ప్రాణాలను డ్రైవర్ కాపాడడంతో సురక్షితంగా ప్రయాణికులు బయటపడ్డారు. శ్రీశైలం నుండి మహానందికి వెళ్తుండగా చోటుచేసుకున్న ఘటనలో డ్రైవర్ చాకచక్యంపై ప్రయాణికుల ప్రశంసల జల్లు కురిపించి డ్రైవర్‌ను అభినందించారు.

## సమగ్ర కుటుంబ సర్వేని వేగవంతం చేయాలి: ఎంపిడిఓ

చీమకుర్తి, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే (యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే)లో ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని ఎంపీడీవో కే రాఘవేంద్ర కోరారు. బుధవారం చీమకుర్తి మండలంలోని కె.వి పాలెం గ్రామంలో జరుగుతున్న సమగ్ర కుటుంబ సర్వేను ఎంపీడీవో పరిశీలించారు. ఎంపీడీవో మాట్లాడుతూ కుటుంబ సర్వే ప్రక్రియను పారదర్శకంగా చేపట్టాలని, వేగవంతంగా పూర్తి చేయాలని, ఇంటి పన్నుల వసూళ్లను త్వరితగతిన పూర్తి చేయాలని ఎంపీడీఓ కె. రాఘవేంద్ర సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కె.వి పాలెం ఇంచార్జ్ పంచాయతీ అభివృద్ధి అధికారి గౌస్, సచివాలయ సిబ్బంది ఉన్నారు.



# శివరాత్రికి ప్రత్యేక భద్రత చేపట్టాం: ఎస్పీ



సూర్యప్రతినిధి, బాపట్ల: మహిళలు, వృద్ధులు, విభిన్న ప్రతిభావంతులకు ప్రత్యేక క్యూ లైన్లు ఏర్పాటు చెయ్యాలని జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ అధికారులను ఆదేశించారు. బుధవారం అమర్తలూరు మండలంలోని ప్రసిద్ధ శ్రీ బాల కోటేశ్వర స్వామి దేవాలయాన్ని సందర్శించారు. ఆలయ నిర్వాహకులు ఘన స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవస్థాన పరిసరాలు, క్యూ లైన్లు, భక్తులు ప్రవేశించే మరియు తిరిగి వెళ్లే మార్గాలు, వ్రతం నిర్వహించే ప్రదేశాలను పరిశీలించారు. సంబంధిత అన్ని శాఖల అధికారులతో ప్రత్యేక సమన్వయ సమావేశం నిర్వహించారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఫిబ్రవరి 14, 15 తేదీలలో భారీ సంఖ్యలో భక్తులు గోవాడ శ్రీ బాల కోటేశ్వర స్వామి దేవస్థానానికి వచ్చి దర్శించుకునే అవకాశం ఉన్నందున భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా తగిన ఏర్పాట్లు చేపట్టాలని అధికారులకు సూచించారు. అన్ని శాఖలు సమన్వయంతో వ్యవహరించి భక్తులకు ఆహ్లాదకర వాతావరణం కల్పించాలని, గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని 13వ తేదీ సాయంత్రం కల్లా అన్ని సౌకర్యాలు పూర్తి చేయాలన్నారు. 14వ తేదీ నుండి 18వ తేదీ వరకు జరిగే ఈ ఉత్సవాలకు చుట్టుపక్కల మండలాల నుండి భక్తులు భారీసంఖ్యలో వాహనాల్లో వచ్చే అవకాశం ఉన్నందున టూ వీలర్, త్రీ వీలర్, ఫోర్ వీలర్ మరియు ఆర్టీసీ బస్సులకు విడివిడిగా పార్కింగ్ ప్రదేశాలు ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రేపల్లె డీఎస్పీ శ్రీనివాసరావు, ఆర్డీఓ రామలక్ష్మి, దేవాదాయ అసిస్టెంట్ కమిషనర్ నాగయ్య, సిఎఫ్ఓ అనుపమ, ఎంపిడిఓ శేషమాంబ, ఎంఆర్ఓ నెహ్రూ బాబు, గోవాడ సర్పంచ్ విజయలక్ష్మి, దేవాలయ చైర్మన్ రమేష్, ఈఓ విఠల్ శ్రీనివాస్ వర్మ మరియు ఇతర సంబంధిత ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మోటార్ సైకిళ్ల దొంగలు అరెస్ట్




మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్: మోటార్ సైకిల్ దొంగతనాలకు పాల్పడుతున్న ముగ్గురు వ్యక్తులను మార్కాపురం పోలీసులు అరెస్టు చేసిన సంఘటన బుధవారం చోటు చేసుకుంది. ఈ సందర్భంగా స్థానిక పోలీస్ స్టేషన్లో మార్కాపురం సిఐ సుబ్బారావు, స్థానిక ఎస్సై వేమన పాత్రికేయుల సమావేశంలో ముద్దాయిల వివరాలు వెల్లడించారు. ముద్దాయిలు నాలుగు ఇన్ ఫీల్డ్ వాహనాలను పలు ప్రాంతాలలో చోరీ చేసుకుని వాటిని అమ్ముకునేందుకు కోమటి వాని కుంట వద్ద ముగ్గురు ముద్దాయిలు బుల్లెట్ మోటార్ సైకిల్ వాహనంపై వెళ్తుండగా పోలీసులు కోమటివి అనుకుంట దగ్గర సాధారణ తనిఖీలు నిర్వహిస్తుండగా, పోలీసులను చూసి పారిపోతుండగా వారిని పట్టుకుని విచారించగా మిగిలిన వాహనాలను చిల్ల చెట్లలో దాచి ఉంచిన వాహనాలను చూపించగా వాహనాలను అదుపులోకి తీసుకొని ముద్దాయిలను అరెస్ట్ చేసి కోర్టుకు ఆధారపరచడం జరిగిందని సిఐ తెలిపారు.

# యుటిఎఫ్ ఆధ్వర్యంలో పోస్ట్‌కార్డు క్యాంపెయిన్



చీమకుర్తి, మేజర్‌న్యూస్: యుటిఎఫ్ చీమకుర్తి మండల శాఖ ఆధ్వర్యంలో పోస్ట్ కార్డు క్యాంపెయిన్ చేపట్టడం జరిగింది. ఈ క్యాంపెయిన్ ముఖ్య ఉద్దేశం ఏమిటంటే – ముఖ్యమంత్రి గారికి ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యలను పోస్ట్‌కార్డు క్యాంపెయిన్ ద్వారా తెలియ జేయుట గురించి. పి ఆర్ సి కమిషన్ చైర్మన్ వెంటనే నియమించాలి. 29% ఐ.ఆర్ వెంటనే ప్రకటించాలి. ఉద్యోగుల, పెన్షనర్ల బకా యిల చెల్లింపుకు రూట్ మ్యాప్ ప్రకటించాలి. సిపిఎస్ రద్దు చేయాలి. మెమో 57 ప్రకారం 2004కు ముందు నియా మక ప్రక్రియ పూర్తి అయిన వారికి పాత పెన్షన్ అమలు చేయాలి. హెల్త్ కార్డుల, మెడికల్ బిల్స్ సమస్యలు వెంటనే పరిష్క రించాలి. రానున్న బడ్జెట్ సమావేశాలలో పై సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రికి ఈ పోస్ట్ కార్డు క్యాంపెయిన్ ద్వారా కోరారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కోశాధికారి నర్రా చిన్నస్వామి, జిల్లా కార్యదర్శి నల్లూరి వెంకటేశ్వర రావు, మండల అధ్యక్ష,కార్యదర్శులు తాళ్లూరి రోజారావు, చలువాది శ్రీనివాసరావు కోశాధికారి పర్వతం వెంకటేశ్వర్లు, సహాధ్యక్షుడు మన్నం శ్రీనివాసరావు ,మహిళా అధ్యక్షురాలు వై ఉమాదేవి, యుటిఎఫ్ నాయకులు నాగార్జున, ఎస్.కె సిలార్, పి బ్రహ్మయ్య, పల్లెల రమేష్,పర్వతం భాస్కర్, పుత్తూరు రమేష్, ఏడుకొండలు, పీరు సాహెబ్, ముప్పూరి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# మహాశివరాత్రికి ఏర్పాట్లు పరిశీలన

పొన్నలూరు, మేజర్‌న్యూస్: ఆదివారం నాడు మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా చెన్నిపాడు పంచాయతీ పరిధిలో సంగమేశ్వరం పుణ్యక్షేత్రంలో సందర్శించు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు కల్పించాలని ఉద్దేశముతో కొండేపి సిఐ జి. సోమశేఖర్ మాట్లాడుతూ అన్నిటికి సంబంధించి క్యూ టీం, మెడికల్ టీం, వెహికల్ పార్కింగ్ ,బందోబస్తీ టీంలు అందరు కూడా సక్రమంగా చేయాలని వాళ్ళకి ప్రొసీడింగ్స్ ఇవ్వాలని సూచించడం జరిగినది. క్యూ లైన్ లో భక్తుల తోటి ఎలాంటి వాదనలు పెట్టుకోకుండా సామరస్యంగా జాగ్రత్తగా పంపించాలని, రద్దీ అనేది లేకుండా చేయాలని క్యూ మేనేజ్మెంట్ వాళ్లకి సూచించడం జరిగినది. పారె వాగులు దగ్గర భద్రతాచర్యలు కట్టుదిట్టంగా అమలు చేయాలని ప్రమాదాలకు ఆస్కారం లేకుండా ప్రత్యేక సిబ్బందిని నియమించాలని ఆదేశించారు. ట్రాఫిక్ నియంత్రణ వాహనాల పార్కింగుకు ప్రత్యేక ఏర్పాటు చేయాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి మహాశివరాత్రి వేడుకలను విజయవంతం చేయాలని సూచించారు.



## మధ్యాహ్నం భోజనం పథకం అమలు సంతృప్తి

### ఫుడ్ కమిషన్ సభ్యులు లక్ష్మీరెడ్డి

కొత్తపట్నం, మేజర్‌న్యూస్: విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనంపథకం అమలు సంతృప్తికరంగా ఉందని ఫుడ్ కమిషన్ సభ్యులు లక్ష్మీరెడ్డి తెలిపారు. బుధ వారం సాయంత్రం మోటిమల్లోని మోటు మాలలోని కేజీబీవీని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రభుత్వం విద్యార్థులకు అనుసరించే మెనూ పాటిస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు విద్యార్థులకు అందించే రుచికరమైన భోజనం సంతృప్తిగా ఉందన్నారు. అనంతరం స్టోర్ రూమ్ తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. భోజనం తయారు చేసే వంటశాల పరిసరాలను పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిసిడిఓ హేమలత, కేజీబీవీ ప్రిన్సిపల్ మీరున్నీసా బేగం, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ విద్యుత్‌పై విజిలెన్స్ తనిఖీ



టంగుటూరు,మేజర్‌న్యూస్: అక్రమ విద్యుత్ వాడకంపై విద్యుత్‌శాఖ విజిలెన్స్ అధికారులు బుధవారం టంగుటూరు మండల పరిధిలో 35 బృందాలుగా విస్తృత తనికీలు చేపట్టి అనేక రకాల కేసులు నమోదు చేయటమే కాకుండా 9 లక్షల 74 వేల అపరాధ రుసుము విధించారు. 13 మంది అధికారులు, 75 మంది సిబ్బంది 35 బృందాలుగా ఏర్పడి మండలంలో విద్యుత్ సర్వీసులు తనకి చేశారు. అనుమతి కన్నా అధిక కేటగేరిలో విద్యుత్ వాడుకుంటున్న 4 గిరికి 27 వేలు, అనుమతించిన లోడ్ కంటే అదనంగా విద్యుత్ వాడుతున్న 106 మందికి 9లక్షల 74 వేలు అపరాధ రుసుము విధించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టీ.హైమవతి, ఆపరేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వి.హరిబాబు, ఒంగోలు డీఈఈ రంగారావు, ఒంగోలు 2 డీఈఈ శ్రీకాంత్, చీమకుర్తి డీఈఈ ఆర్.మోహన్ రావు, విజిలెన్స్ డీఈఈ నారాయణ, కె.వెంకటేశ్వర్లు, ఏఈ కే.కోటయ్య, ఏఈ కోటేశ్వరరావు, ఆపరేషన్ ఏఈఈలు విద్యుత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా దీన్ దయాళ్ వర్ధంతి



గిద్దలూరు, మేజర్‌న్యూస్: భారతీయ జనతా పార్టీ జాతీయ, రాష్ట్ర, జిల్లా అధ్యక్షులు పిలుపు మేరకు భారతీయ జనతా పార్టీ వ్యవస్థాపకులు పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ వర్ధంతి జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ జెవి నారాయణ ముఖ్య అతిథిగా వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా ఉపాధ్యక్షులు భవనాసి వెంకట రామాంజనేయులు, మాజీ ఎస్‌సి మోర్చా ప్రధాన కార్యదర్శి మట్టేమల్ల పుల్లయ్య, వర్రా భూపాల్, సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com
PRAKASAM ప్రకాశం MARKAPURAM మార్కాపురం BAPATLA బాపట్ల

# ప్రభుత్వాసుపత్రుల్లో సకాలంలో వైద్యం అందించాలి: కలెక్టర్

**సూర్యప్రతినిధి, బాపట్ల**

ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు మంచి వైద్యం అందాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి ఆదేశించారు. బాపట్ల పట్టణంలోని ప్రాంతీయ వైద్యశాలను జిల్లా కలెక్టర్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగి మంచి ఆరోగ్యం, సంతోషంతో ఇంటికి తిరిగి వెళ్లాలని కలెక్టర్ చెప్పారు. వైద్యం కొరకు వచ్చే రోగులతో మర్యాదగా వ్యవహరించాలన్నారు. రోగులకు సంతృప్తి స్థాయిలో వైద్యం అందించాలని కలెక్టర్ చెప్పారు. ప్రాంతీయ వైద్యశాలలో అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. వైద్య పరీక్షలు నిర్వహించే ప్రతి విభాగాన్ని ఆయన పరిశీలించారు. వైద్యం పొందుతున్న రోగులతో ఆయన మాట్లాడారు. వైద్య పరీక్షలకు వచ్చిన ప్రజలతోనూ ఆయన మాట్లాడారు. 100 పడకల ఆసుపత్రిలో 21 మంది వైద్యులు ఉండడం, ఓపి విభాగాలు, ఎన్టీఆర్ ఆరోగ్య శ్రీ వైద్య సేవలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రతిరోజు 350 నుంచి 450 మంది వైద్య పరీక్షలకు ప్రజలు వస్తుంటారని వైద్య అధికారులు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. ఓ పి విభాగం, తదితరమైన దస్త్రాలను ఆయన పరిశీలించారు. వైద్యం కొరకు ఎంతమంది వస్తున్నారు,



ఎలాంటి కేసులు నమోదు అవుతున్నాయి, ఎలా వైద్యం అందిస్తున్నారంటూ ప్రతి డాక్టర్ తో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. వైద్యశాలకు మంజూరైన యంత్రాలు, పరికరాలు, ఉపకరణాలు, తదితరమైన వస్తువులన్నీ వినియోగంలో ఉండాలని కలెక్టర్ పునరుద్ఘటించారు. వినియోగంలో లేని వస్తువులేవి వైద్యశాలలో ఉండరాదని ఆదేశించారు. రోగులకు అవసరమైన ఔషధాలు ముందస్తుగా నిల్వ చేసుకోవాలని, అందుబాటులో లేకుంటే అత్యవసరంగా కొనుగోలు చేయాలని సూచించారు. ఔషధాల కొరత లేకుండా వైద్య అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. కాన్పుల విభాగం, ఈసీజీ, ఎక్స్ రే, స్కానింగ్ గదులు, రోగులకు గాయాలు కడిగే గదిలో ఔషధాలు, సౌకర్యాలు, ఎస్ ఎన్ సి యులో శిశువులకు అందిస్తున్న వైద్య సేవలను పరిశీలించారు. ఆయన వెంట వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ సిద్ధార్థ, అయితే అధికారులు ఉన్నారు.

# ప్రైవేట్ ఆంబులెన్స్‌లు అధిక ఛార్జీలు వసూలు చేస్తే కఠిన చర్యలు: కలెక్టర్, ఎస్పీ

**సూర్యప్రతినిధి, బాపట్ల**

ప్రైవేట్ అంబులెన్స్ యజమానులు ప్రభుత్వం నిర్ణయించిన రవాణా చార్జీల మేరకే ఫీజులు వసూలు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ న్యూ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన సమావేశంలో జిల్లా ఎస్పీ ఉమా మహేశ్వరరావు పాల్గొన్నారు.ప్రభుత్వ ఆసుపత్రుల్లో అనివార్య పరిస్థితుల్లో రోగులు మృతి చెందిన సందర్భాల్లో మృతదేహాన్ని గౌరవప్రదంగా తరలించే బాధ్యత సంబంధిత ఆసుపత్రి సూపరింటెండెంట్, మెడికల్ ఆఫీసర్‌లదేనని స్పష్టం చేశారు. అంబులెన్స్ సేవల పేరుతో అదనపు రుసుములు వసూలు చేయడం లేదా ప్రజలను ఇబ్బందులకు గురిచేయడం సహించబోమని




హెచ్చరించారు.ప్రభుత్వం నిర్దేశించిన ధరల పట్టికను అంబులెన్స్ యజమానులు స్పష్టంగా ప్రదర్శించాలని సూచించారు. నిబంధనలు ఉల్లంఘించినట్లయితే కఠిన చర్యలు తప్పవని తెలిపారు.ఏవైనా ఫిర్యాదులు లేదా సమస్యలు ఉంటే కలెక్టర్ కార్యాలయ కంట్రోల్ రూమ్ నంబర్ 1967 / 7702806804 ను సంప్రదించాలని సూచించారు. సమావేశంలో డీఎంహెచ్‌వో డాక్టర్ విజయమ్మ, డీసీహెచ్ డాక్టర్ పద్మావతి తదితర అధికారులు పాల్గొన్నారు. సోషల్ మీడియాలో అసత్య ప్రచారం చేస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్, ఎస్పీ హెచ్చరించారు. కచ్చితత్వం లేకుండా తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేయడం చట్టపరమైన నేరమని స్పష్టం చేశారు. ప్రభుత్వానికి సంబంధించిన అంశాలపై ఎలాంటి సమాచారం ప్రచారం చేసే ముందు సంబంధిత అధికారుల నుంచి స్పష్టమైన వివరణ తీసుకోవడం తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ప్రజల్లో అపోహలు, గందరగోళం కలిగించే విధంగా పోస్టులు, సందేశాలు పంపితే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# త్రిపురాంతకేశ్వరస్వామి ఉత్సవాలకు ఏర్పాట్లు చేయాలి: జెసి

త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని త్రిపురాంతకేశ్వర స్వామి మహాశివరాత్రి ఏర్పాట్లు యుద్ధ ప్రాతికపై పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు అధికారులను ఆదేశించారు. బుధవారం జాయింట్ కలెక్టర్ త్రిపురాంత కేశ్వర స్వామి ఆలయానికి చేరుకుని ఏర్పాట్లను పరిశీలించారు. బస్సుల నిలుపు స్థలం, ఆలయ కొండమీద శుభ్రత, వంటి రోడ్డు మార్గాలను ఏర్పాట్లు పరి శీలించితగిన సూచ నలు చేశారు. రెండు రోజుల్లో మహా శివరాత్రి ఉత్సవాలు ప్రారంభం కానుండగా 50 శాతం పనులు కూడా పూర్తి కాలేదని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆలయం పరిసరాల ను పరిశీలించిన స్వామి ఆలయం ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం బాల త్రిపుర సుందరి దేవి ఆలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో వివిధ శాఖల అధికారులకు



సూచనలు చేశారు. దర్శనం లైన్లో ఖచ్చితంగా నియమాలు పాటించాల న్నారు. ప్రోటో కాల్ ఉన్నవారిని మాత్రమే వీఐపీలుగాగుర్తించా లని తెలిపారు.అన్ని శాఖల సిబ్బంది మొబైల్ నెంబర్లు అందుబాటులో ఉంచుకుని త్రాగు నీరు, లైటింగ్, కుర్చీలు, వంటి ఏర్పాట్లను చేయాల న్నారు. ఎన్ఎస్పి కెనాల్ నుంచి అమ్మవారి గుడి వరకు సిబ్బందిని కేటా యించుకుని ఆదేశాలు ఇవ్వాలన్నారు. మెట్లమార్గంలో దుమ్ము లేకుండా దశలవారీగా నీరు చల్లాలని, ఆర్ అండ్ బి అధికారులు రోడ్ల గుంతలను పూడ్చాల న్నారు. ఈ మహా శివరాత్రి ఏర్పాటుకు మార్కాపురం గిద్దలూరు వైపాలెం ఒంగోలు డిపోల నుంచి 20 ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేస్తున్నట్లు ఆర్టీసీ అధికారులు జేసీకి వివరించారు. పార్కింగ్, టాయిలెట్స్ పై ప్రత్యేక చర్యలు చేపట్టాలని తెలిపారు. 14వ తేదీ నుంచి 16 వ తేది వరకు ప్రతి రోజు 2వేల మందికి భోజన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఉద్యోగులందరూ ఐడి కార్డుతో హాజరు కావాలని, ఎన్ఎస్పి కెనాల్ స్నానాల దగ్గర పోలీసులు జాగ్రత్తగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి సబ్ కలెక్టర్ శివరామిరెడ్డి, డిఎస్పి పి.నాగరాజు, డీఎంహెవో వాణిశ్రీ, ఎన్.ఎస్.పి డీఇఇ విజయలక్ష్మి, ఇతర అన్నీ శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# టూ వీలర్ వర్కర్స్, మెకానికుల సమస్యలను పరిష్కరించాలి: దాయనేని

ఒంగోలు కల్చరల్, మేజర్‌న్యూస్: ద్విచక్ర వాహన మెకానికుల ఆర్థిక పరిస్థితులను రాష్ట్ర ప్రభుత్వంఅర్ధం చేసుకొని పరిష్కరించాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ టూవీలర్ మెకానికుల వెల్ఫేర్ అసోసి యేషన్ అధ్యక్షులు దాయనేని ధర్మారావు బుధవారం తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు ఎనిమిది లక్షల మంది టూ వీలర్ కార్మికులు కులమతాలకు అతీ తంగా ఎంతో కాలం నుండి మెకానిక్ వృత్తినే నమ్ము కొని జీవిస్తున్నారు. తమ సమస్యలను గురించి ముఖ్య మంత్రి చంద్రబాబు



నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, రాష్ట్ర మంత్రి లోకేష్, కార్మిక శాఖా మంత్రి సుభాష్ తదితర మంత్రు లకు టూ వీలర్, త్రీ వీలర్, ఫోర్ వీలర్, సిక్స్ వీలర్ మెకానిక్‌లు, కార్మిక నాయ కులు ఎన్నో సార్లు ప్రజా ప్రతినిధులు, నాయకుల దృష్టికి తీసుకుపో యినప్ప టికీ తమ సమస్య పరిష్కారం కాలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మతాలకు, కులాలకు, చేతి వృత్తిదారు లకు, భవన నిర్మాణ కార్మికులకు తదితర ఎన్నో సంఘా లకు కుల ప్రాతిపదికన కార్పొరేషన్లు ఇవ్వడం జరిగింది. రాష్ట్రంలో దాదాపు టూ వీలర్, త్రీ వీలర్, ఫోర్ వీలర్, సిక్స్ వీలర్ అందరూ కలిసి సుమారు ముప్పై లక్షల మంది దీనిపై ఆధారపడి జీవిస్తున్నారు. బుధవారం నుండి జరుగుతున్న అసెంబ్లీ సమావేశాలలో ప్రభుత్వ పెద్దలు దీనిపై ప్రత్యేక దృష్టి సారించి మోటార్ మెకానిక్ వెల్ఫేర్ కార్పొరేషన్ ఇవ్వాలని కోరుతున్నారు.



## భైరవకోనలో పనులు పర్యవీక్షించిన టిడిపి నేతలు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రముఖ పర్యాటక శైవక్షేత్రమైన భైరవకోనలో మహాశివరాత్రి సందర్భంగా జరుగుతున్న అభివృద్ధి పనులను ప్రభుత్వ జాతీయ సలహామండలి సభ్యుడు డాక్టర్ బొమ్మనబోయిన వెంగయ్య, ఒంగోలు పార్లమెంట్ టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి యన్.సి.మాలకొండయ్య, ట్రస్టుబోర్డు మెంబర్ వెంకట రాజు బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా జలపాతం వద్ద,రహదారుల వెంబడి జరుగుతున్న అభివృద్ధి పనులు అదేవిధంగా భక్తులకు పర్యాటకులకు అవసరమైన వసతుల ఏర్పాట్లను పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహాశివరాత్రి ఉత్సవాలు విజయవంతం చేయడానికి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి సూచనల మేరకు భక్తులకు ఇబ్బందులు లేకుండా అన్నివసతులు కల్పిస్తున్నట్లు టిడిపి నాయకులు అన్నారు.



## హనుమంత వాహనంపై స్వామివార్ల గ్రామోత్సవం

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా ప్రముఖ పుణ్యక్షేత్రం మిట్టపాలెం శ్రీనారాయణస్వామి దేవస్థానం నందు రెండవరోజు మంగళవారం శ్రీదేవి భూదేవి సమేత మహావిష్ణువు శ్రీనారాయణస్వామివార్లను హనుమంత వాహనంపై గ్రామోత్సవం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం సుబ్రమణ్య మూలమంత్ర పూర్వక సర్వసూక్త ఆంజనేయ మన్యుసూక్త హోమపూజలు నిర్వహించి అనంతరం లఘుపూర్ణాహుతి నిర్వహించి మహానైవేద్యం సమర్పించి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం ప్రత్యేకంగా అలంకరించిన హనుమంత వాహనం మీద శ్రీదేవి భూదేవి సమేత శ్రీమహావిష్ణువు శ్రీనారాయణ స్వామిని నెలకొల్పి దేవస్థానం ఈఓ శ్రీ గిరిరాజ నరసిం హబాబు, ధర్మకర్త కె.చినఆదినారాయణ ఆధ్వర్యంలో ప్రధాన అర్చకులు యం.ప్రసాదుశర్మ, ఉభయదాతలు వెలిగండ్ల మండలం బాపనపల్లి వాస్తవ్యులు పెరుగు చెంచయ్య, నారాయణమ్మ కుమారులు, కుటుంబ సభ్యులచే ప్రత్యేక పూజలు చేసి అనంతరం మేళతాళాలు, బాణసంచా పేలుళ్ల మధ్య వైభవంగా మిట్టపాలెం, కోవిలంపాడు గ్రామాల్లో స్వామివార్ల ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, భక్తులు, దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.

# మహాశివరాత్రికి పటిష్ట ఏర్పాట్లు

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: పెద్ద దోర్నాలలో దోర్నాల పెద్దారవీడు అధికారులతో స్థానిక మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో మహాశివరాత్రి సందర్భంగా సమీక్ష సమావేశం నిర్వహించారు. మహా శివరాత్రికి లక్షలాదిగా యాత్రికులు శివ స్వాములు వచ్చే అవకాశం ఉన్నందున పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని మార్కాపురం జిల్లా జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు అధికారులను ఆదేశించారు. మహా శివరాత్రి ఏర్పాట్లపై ఆయా ప్రభుత్వ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు మాట్లాడుతూ ఈ నెల 15న జరిగే మహా శివరాత్రి సందర్భంగా లక్షలాదిగా యాత్రికులు వచ్చే



అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ శివ రామిరెడ్డి, డిడిఓ బాలు నాయక్, సిఐ అజయ్ కుమార్, ఎస్సై వెంకటరమణయ్య, ఎండిఓ ప్రసన్న దేవి, తాసిల్దార్ సిహెచ్ అశోక్ కుమార్ రెడ్డి, డిప్యూటీ ఎంపీడీవో శివకోటేశ్వరరావు, అధికారులు పాల్గొన్నారు.

# పండిత్ దీన్‌దయాల్ ఉపాధ్యాయ వర్ధంతి వేడుకలు

**సూర్యప్రతినిధి, మార్కాపురం**

పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ఆశయాలను కొనసాగించాలని వారిని ఆదర్శంగా తీసుకొని అంత్యోదయ దిశగా అడుగులు వేయాలని బీజేపీ రాష్ట్ర నాయకులు పీవీ కృష్ణారావు అన్నారు. పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ వర్ధంతి సందర్భంగా మార్కాపురం జిల్లా కేంద్రంలోని బిజెపి కార్యాలయంలో పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలు వేసి ఆయన సేవలను స్మరించుకున్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకురాలు శాసనాల సరోజిని, బొంతల కృష్ణ, శ్రీకాంత్, సుబ్బారావు, డాక్టర్ రాంప్రసాద్, డాక్టర్ కిరణ్, జి.సతీష్, వెంకటేశ్వర్ రెడ్డి, నాగరాజు, రమేషు, నారాయణమ్మ పాల్గొన్నారు.



# నల్లగుంట్ల గ్రామానికి తారురోడ్డు పనులకు శంకుస్థాపన





పెద్దదోర్నాల, మేజర్‌న్యూస్: దోర్నాల మండలం లోని కర్నూల్- గుంటూరు ప్రధాన రహదారి (కెజి రోడ్డు) నుండి నల్లగుంట్ల గ్రామానికి 3.4 కిలోమీటర్ల మేర రూ.2 కోట్ల నిధులతో తారు రోడ్డు నిర్మాణ పనులకు యర్రగొండపాలెం నియోజకవర్గం టీడీపీ ఇంచార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు శంకు స్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తుందన్నారు. గ్రామాలలో సీసీ రోడ్లుగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. టీడీపీ ప్రభుత్వం గ్రామీణ అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తోందని, రహదారులు, తాగునీరు, విద్యుత్, విద్యా సదుపాయాల విస్తరణపై దృష్టి సారించిందని తెలిపారు. నల్లగుంట్ల గ్రామానికి అవసరమైన అంతర్గత రహదారులు, డ్రైనేజీ, వీధి దీపాలు, తాగు నీటి సదుపాయాల కోసం కూడా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం గ్రామ ప్రజలు ఇచ్చిన అర్జీలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ప్రధాన మంత్రి ఉజ్వల యోజన పథకం ద్వారా మహిళలకు ఉచితగ్యాస్ పంపిణీ కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దోర్నాల మండలం టీడీపీ అధ్యక్షులు షేక్ మాబు, తెలుగు దేశం జిల్లా ఉపాధ్యక్షులు ఏరువా మల్లికార్జునరెడ్డి, జనసేన పార్టీ అధ్యక్షులు కేతి వెంకట మోహన మురళి, సొసైటీ చైర్మన్ బట్టు సుధాకర్ రెడ్డి, బిజెపి పార్టీ జిల్లా ప్రధాన తంగిరాల అశోక్ రెడ్డి, కార్యదర్శి సీనియర్ నాయకులు రావి కింది సుబ్బరత్నం, పప్పుతి సుబ్బారావు, లీగల్ సెల్ అధ్యక్షులు వల్లభ నేని కాశయ్య, దొడ్డ శేషాద్రి, కొప్పుల సుబ్బారెడ్డి, చంటి, రామ్‌శెట్టి కృష్ణ, మండల కూటమి నాయకులు, నల్లగుంట్ల గ్రామ తెలుగుదేశం పార్టీ మాజీ సర్పంచ్ రామకృష్ణ, శేఖర్‌బాబు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ముక్తేశ్వరంలో మహాశివరాత్రి ఏర్పాట్లు పరిశీలించిన రెవెన్యూ, పోలీస్ అధికారులు

బేస్తవారిపేట, మేజర్‌న్యూస్: ఈనెల 15వ తేదీన మహాశివరాత్రి పండుగ సందర్భంగా బేస్తవారిపేట మండలంలోని మోక్షగుండం గ్రామంలో వెలిసిన శ్రీ ముక్తేశ్వరస్వామి దేవస్థానంనకు వచ్చేటువంటి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండేందుకు చర్యలను బేస్తవారిపేట ఎమ్మార్వో జితేంద్ర కుమార్ ఎస్సై రవీంద్రారెడ్డి బుధవారం ముక్తేశ్వరం దేవస్థానానికి వెళ్లి ఏర్పాట్లను పరిశీలించారు. మహాశివరాత్రి పండుగ సందర్భంగా పురస్కరించుకొని భక్తులు రాత్రివేళ జాగారం సందర్భంగా వచ్చే భక్తులు ఎటువంటి ఆటంకాలు, ఎటువంటి ఇబ్బంది రాకుండా, ట్రాఫిక్ అంతరాయం కలగకుండా శ్రీ ముక్తేశ్వరం దేవస్థానం జాతర సందర్భంగా ముందస్తు ఏర్పాట్లు పరిశీలించారు. సంస్కృత కార్యక్రమాలు మరియు అన్న వితరణ కార్యక్రమం, రాత్రి వేళల్లో విద్యుత్ అంతరాయం లేకుండా ఉండేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని తాసిల్దార్ జితేంద్ర కుమార్ ఆలయ కమిటీ నిర్వాహకులకు సూచించారు. ఎండోమెంట్ అధికారి చిక్కడు శ్రీనివాసులు, పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ దేవాలయం దేవాలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## భవన నిర్మాణాల అనుమతుల జారీలో జాప్యం తగదు

### ఒడా అధికారుల సమీక్షలో జేసి



ఒంగోలు, మేజర్ న్యూస్: ఒంగోలు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ పరిధిలో జరిగే భవన నిర్మాణాలకు అనుమతుల జారీలో జాప్యం ఉండరాదని జాయింట్ కలెక్టర్ కల్పనాకుమారి స్పష్టం చేశారు. ఈ సంస్థకు వైస్ చైర్మన్‌గా ఉన్న ఆమె బుధవారం సిబ్బందితో ప్రకాశం భవనంలో ప్రత్యేకంగా సమీక్ష సమావేశం నిర్వహించారు. పట్టణ ప్రణాళిక విభాగానికి సంబంధించి ప్రస్తుతం అమలవుతున్న ఎల్.ఆర్.ఎస్, బి.పి.ఎస్, ఏపీ డి.పి.ఎం.ఎస్, ఇంజనీరింగ్ విభాగం, గ్రామ పంచాయతీలలోని భవన నిర్మాణాలకు ఇచ్చే అనుమతుల్లో పురోగతిపై ఆరా తీశారు.

## మహాశివరాత్రి ఏర్పాట్లను పటిష్టంగా చేపట్టాలి

### కోఆర్డినేషన్ కమిటీ సమావేశంలో తహసీల్దార్ ఆర్.బ్రహ్మయ్య



చీమకుర్తి, మేజర్‌న్యూస్: దక్షిణ కాశీగా ప్రసిద్ధిగాంచిన రామతీర్థం పుణ్యక్షేత్రానికి 15వ తేది మహాశివరాత్రికి భారీగా భక్తులు రానుండటంతో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని చీమకుర్తి తహసిల్దార్ ఆర్.బ్రహ్మయ్య పేర్కొన్నారు. బుధవారం చీమకుర్తి తహసిల్దార్ కార్యాలయంలో మహాశివరాత్రికి భక్తులకు కల్పించాల్సిన సౌకర్యాలపై అన్నిశాఖల అధికారులతో ఆర్ బ్రహ్మయ్య కోఆర్డినేషన్ కమిటీ సమావేశం ఏర్పాటు చేశారు ఈ సమావేశంలో ఎంపీడీవో కే రాఘవేంద్ర, దేవస్థాన కార్యనిర్వణాధికారి డి.రజనీకుమారి, చక్రవర్తి, సీ.ఐ.,డీ ప్రసాద్., డాక్టర్ అప్సర భాష, ఆర్ ఎల్ పురం., పంచాయితీ సెక్రటరీ నరేంద్ర, అన్న దానసత్రాల నిర్వహకులు ముప్పూరి చలమయ్య, ఆర్.సుబ్బారావు., గంగిరెడ్డి ఓబుల్ రెడ్డి, ముత్యాల ప్రసాద్, పొదిలి రాములు, ఎం.గాన మురళి, బీరాల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## శ్రీ పాతాళ నాగేశ్వరస్వామి బ్రహ్మోత్సవానికి క్రిష్ణకిశోర్‌కు ఆహ్వానం



గిద్దలూరు, మేజర్‌న్యూస్: మార్కాపురం జిల్లా గిద్దలూరు పట్టణంలోనీ శ్రీ పాతాళ నాగేశ్వరస్వామి వారి బ్రహ్మోత్సవం పురస్కరించుకుని ఆలయ కార్యనిర్వహణ అధికారి, చైర్మన్, ధర్మకర్తల మండలి సభ్యులు తెలుగుదేశం పార్టీ నాయకులు ముత్తుముల కృష్ణ కిశోర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి మొదటి ఆహ్వాన పత్రికను అందచేసి బ్రహ్మోత్సవానికి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధి, భక్తులకు అందిస్తున్న సౌకర్యాలు, బ్రహ్మోత్సవాల ఏర్పాట్ల గురించి ఆయనకు వివరించారు. ఆహ్వానాన్ని స్వీకరించిన క్రిష్ణ కిశోర్ రెడ్డి బ్రహ్మోత్సవాలలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందుతానని తెలిపారు. ఆలయ అభివృద్ధికి తాను ఎల్లప్పుడూ సహకరిస్తానని హామీ ఇచ్చారు. భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని స్వామివారి కృప పొందాలని క్రిష్ణ కిశోర్ కోరారు.

## యునానీ వైద్యంతో ప్రయోజనాలు: ఆర్‌డిడి

### ఆయుష్ శాఖ కార్యాలయంలో ఘనంగా. 'జాతీయ యునానీ దినోత్సవ' వేడుకలు




ఒంగోలు, మేజర్‌న్యూస్ : యునానీ వైద్యంతో ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని, పురాతన వైద్యంపై ప్రజలు మొగ్గు చూపాలని ఆయుష్ శాఖ రీజనల్ డిప్యూటీ డైరెక్టర్ డా. శేఖర్‌రాజు పిలుపునిచ్చారు. ఒంగోలులోని ఆయుష్ శాఖ కార్యాలయంలో బుధవారం జాతీయ యునానీ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. హకీమ్ అజ్మల్ ఖాన్ జయంతి సందర్భంగా యునానీ వైద్యంపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. ఈక్రమంలో ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీడీ శేఖర్ రాజు మాట్లాడుతూ యునానీ వైద్య రంగానికి మార్గదర్శకుడిగా హకీమ్ అజ్మల్ ఖాన్‌ను పరిగణిస్తారని పేర్కొన్నారు. యునానీ వైద్య విధానం, ప్రాముఖ్యత గురించి వివరించారు. వైద్య ప్రయోజనాలను ప్రజల్లోకి తీసుకెళ్ళేందుకు తీసుకుంటున్న చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. యునానీ వైద్యం వలన ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని, ప్రజలు పాత వైద్యాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ వైద్యాధికారిణి డా. ఎం. భ్రమరాంబ, యునానీ వైద్యులు ఎం. రాజ్ కుమార్, డా. పి.విమల ప్రియదర్శిని, కార్యాలయ సూపరిండెంట్ కోటేశ్వరమ్మ, సిబ్బంది పాల్గొన్నారు.

## 'పాకల బీచ్ ఫెస్టివల్'కు భారీ బందోబస్తు

### ట్రాఫిక్, భద్రత, సముద్ర స్నానాలపై ప్రత్యేక చర్యలు

### బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజు



సింగరాయకొండ, మేజర్‌న్యూస్: పాకాలబీచ్ ఫెస్టివల్ సందర్భంగా ప్రజలకు ఆహ్లాదకరమైన అనుభూతితో పాటు పూర్తి భద్రత కల్పించడమే లక్ష్యంగా భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు ప్రకాశం జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు తెలిపారు. బీచ్ ఫెస్టివల్ ఏర్పాట్లను పోలీసు అధికారులతో కలిసి ఎస్పీ పరిశీలించారు. ఫెస్టివల్ రోజుల్లో ట్రాఫిక్ అంతరాయం లేకుండా ఉండేందుకు ప్రత్యేక ట్రాఫిక్ ప్లాన్ రూపొందించినట్లు తెలిపారు. బీచ్‌కు వచ్చే వాహనాలకు ప్రత్యేక మార్గాలు కేటాయించడంతో పాటు, రెండు చక్రాల, నాలుగు చక్రాల వాహనాలకు వేర్వేరు పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. అవసరమైన చోట్ల ట్రాఫిక్ డైవర్షన్లు అమలు చేసి, పోలీసులు నిరంతరం విధులు నిర్వహిస్తారని చెప్పారు. ఫ్లెక్సీలు, సైన్ బోర్డులు, ఎంట్రీ, ఎగ్జిట్ సూచిక బోర్డులు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. బీచ్‌కు వచ్చే మార్గంలో వాహనాలు ఆగిపోతే వెంటనే తొలగించేందుకు క్రేన్లు, టోయింగ్ వాహనాలు సిద్ధంగా ఉంచుతున్నామన్నారు. సముద్రంలో స్నానం చేసే ప్రజల భద్రత దృష్ట్యా పోలీసులు, మెరైన్ సిబ్బంది, 50 మంది గజ ఈతగాళ్లను నియమించనున్నట్లు తెలిపారు. కార్యక్రమాల వేదికల వద్ద, ప్రేక్షకుల ప్రాంతాల్లో పోలీస్ సిబ్బంది నిరంతరం పర్యవేక్షణ చేస్తారన్నారు. బీచ్ ఫెస్టివల్‌ను సురక్షితంగా, ఆనందంగా, గుర్తుండిపోయే విధంగా నిర్వహించేందుకు జిల్లా పోలీస్ శాఖ పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉందని జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు తెలిపారు. ఫెస్టివల్ ప్రాంతమంతా సీసీటీవీ కెమెరాలు, డ్రోన్ కెమెరాల ద్వారా పర్యవేక్షణ చేపడుతున్నట్లు, అనుమానాస్పద కదలికలపై వెంటనే స్పందించేందుకు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి, అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేస్తాయని చెప్పారు. ఏదైనా ఇబ్బంది ఎదురైతే వెంటనే పోలీసులను సంప్రదించాలని లేదా 112/100 నంబర్లకు గాని తెలియపరచాలని ఎస్పీ ప్రజలను కోరారు. జిల్లా ఎస్పీ వెంట ఒంగోలు డిఎస్పీ ఆర్.శ్రీనివాసరావు, సింగరాయకొండ సీఐ హాజరత్తయ్య, మెరైన్ సీఐ జి.శివన్నారాయణ సింగరాయకొండ ఎస్సై బి.మహేంద్ర, టంగుటూరు ఎస్సై నాగమలేశ్వరరావు, జరుగుమల్లి ఎస్సై బి.మహేంద్ర, సిబ్బంది ఉన్నారు.

# ప్రభుత్వం స్పందిస్తేనే 'పైసలొచ్చేది'

- నిలిచిపోయిన కార్పొరేషన్ నిధులు
- స్టాంప్ డ్యూటీ సుమారు రూ.24 కోట్లు
- బిపిఎస్, ఎల్ఆర్ఎస్‌ల నిధులు మరో రూ. 24 కోట్లు
- సిఫ్ఎంస్‌లో నిలిచిన ఇంకో రూ.26 కోట్లు
- నిధుల్లేక సతమతమవుతున్న కార్పొరేషన్ అధికారులు
- ప్రభుత్వం స్పందించి నిధులిస్తే అభివృద్ధి పరుగులు



ఒంగోలు కార్పొరేషన్, మేజర్‌న్యూస్: ఒంగోలు కార్పొరేషన్‌లో ఆర్థిక పరిస్థితులు విచిత్ర పరిస్థితులో చిక్కుకున్నాయి. అభివృద్ధి కార్యక్రమాలు చేసేందుకు నిధులున్నా వినియోగించుకోలేని వింత పరిస్థితులు నెలకొని ఉన్నాయి. కార్పొరేషన్‌కు రావాల్సిన దాదాపు రూ.74కోట్ల డబ్బులు ప్రభుత్వం వద్ద పెండింగ్‌లో ఉండటంతో ఏ పని చేయాలన్నా అధికారులు ఆచితూచి అడుగులు వేయాల్సిన దుస్థితి నెలకొని ఉంది. ప్రభుత్వం పెద్దమనసు చేసుకొని నిధులు విడుదల చేస్తే ఒంగోలు నగరంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఊతమిచ్చినట్లవుతోందని అధికారులు చెబుతున్నారు.

**ప్రభుత్వం వద్ద కార్పొరేషన్ నిధులు**

ఒంగోలు రిజిస్టర్ కార్యాలయంలో జరిగే ప్రతి భూ రిజిస్ట్రేషన్ మీద కార్పొరేషన్‌కు 1.5 శాతం సర్‌చార్జీ ఆన్ స్టాంప్ డ్యూటి రావాలి. ఇవి స్టాంప్ డ్యూటి మీద కార్పొరేషన్‌కు వచ్చే సర్ చార్జీ డబ్బులు. నెలకు సుమారుగా రూ.1.50కోట్లు ఆదాయం వస్తుంది. గతంలో రిజిస్టర్ ఆఫీసు నుంచి కార్పొరేషన్‌కు నెలనెలా ఈడబ్బులు జమయ్యేవి. ఈడబ్బుల చెల్లింపు గత 2024 సంవత్సరం అక్టోబర్ నుంచి ఆగిపోయాయి. ఇప్పటివరకు కార్పొరేషన్‌కు సుమారు రూ.24కోట్ల వరకు రావాల్సి ఉందని అధికారులు చెబుతున్నారు. స్టాంప్ డ్యూటి డబ్బులన్నీ ప్రభుత్వం వద్ద ఆగిపోవడంతో ఏం చేయాలో పాలుపోక అధికారులు ఇబ్బందులు పడుతున్నారు. బిపిఎస్, ఎల్ఆర్ఎస్ స్కీం ద్వారా కార్పొరేషన్‌కు వచ్చిన డబ్బులు సుమారు మరో రూ.24కోట్లు ప్రభుత్వం వద్దనే ఉండిపోయాయి. ఇందులో పూర్వపు బిపిఎస్‌లో వచ్చిన ఆదాయం దాదాపు రూ.10కోట్లు ఉంటే. తాజాగా గత ఏడాది వచ్చిన బిపిఎస్, ఎల్ఆర్ఎస్ స్కీం తాలుకా డబ్బులు మరో రూ.14 కోట్లు ఉంది. వెరసి ఈ డబ్బులు సుమారు 24 కోట్లు ప్రభుత్వ ఖజానాలో ఉన్నాయి. కార్పొరేషన్ సాధారణ నిధులు నుంచి ఇంకో రూ.26 కోట్లు డబ్బులు కాంట్రాక్టర్‌లకు చెల్లింపులు చేయాల్సిన సొమ్ము ఆగిపోయింది. నగరంలో జరిగిన వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి కాంట్రాక్టర్లకు చెల్లించాల్సిన డబ్బులు ఇవి. గత ఏడాది కాలంగా సిఫ్ఎంస్ సిస్టంలోనే నిలిచిపోవడంతో కాంట్రాక్టర్‌లు ఇబ్బంది పడుతున్నారు. అందుబాటులో ఉన్న కార్పొరేషన్ జనరల్ ఫండ్ నుంచి కాంట్రాక్టర్‌లకు చెల్లించాల్సిన డబ్బుల మీద కూడా ప్రభుత్వం కర్ర పెత్తనం చేస్తుండటంతో నగరంలో అభివృద్ధి కార్యక్రమాలు కుంటుపడుతున్నాయి. ఈ విధంగా సుమారు రూ.74 కోట్ల నిధులు కార్పొరేషన్‌కు సంబంధించినవి ప్రభుత్వం వద్ద ఫ్రీజింగ్‌లో పడ్డాయి.

**దినదినగండంగా పాలన**

అంగట్లో అన్నీ ఉన్నా అల్లుడు నోట్లో శని ఉందన్న సామెతగా కార్పొరేషన్ ఖజానాకు రావాల్సిన డబ్బులు పెద్ద మొత్తంలో ప్రభుత్వం వద్ద నిలిచిపోవడంతో కార్పొరేషన్ పాలన దినదిన గండంగా మారింది. వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు చెల్లించాల్సిన డబ్బులు చెల్లించకపోవడంతో నగరంలో కొత్తగా ఏఅభివృద్ధి కార్యక్రమం చేపట్టాలన్నా నిధుల సమస్య వెంటాడుతోంది. నగరంలోని శివారు కాలనీలకు ప్రతిరోజు ట్యాంకర్ల ద్వారా తాగునీటిని సరఫరా చేస్తున్నారు. ఇందు కోసం ట్రిప్పుకు ఇంత అని ట్యాంకర్ల యజమానులకు కార్పొరేషన్ ద్వారా చెల్లించాలి. ఈ డబ్బుల చెల్లింపు గత ఏడాదిన్నరగా జరగలేదు. దాదాపు రూ.2.50 కోట్లు ట్యాంకర్ల యజమానులకు చెల్లించాలి. బిల్లుల చెల్లింపులు సక్రమంగా జరగకపోవడంతో గత పది రోజులుగా ట్యాంకర్ల యజమానులు సగానికి పైగా ట్యాంకర్లను నిలిపివేశారు. సుమారు 43 ట్యాంకర్లు ప్రతిరోజు అందుబాటులో ఉండాల్సి ఉండగా అందులో సగం మాత్రమే ఇప్పుడు తిరుగుతున్నాయి. బిల్లులు పెండింగ్‌లో ఉండటంతో డీజిల్‌కు, డ్రైవర్‌ల జీతాలకు, ట్యాంకర్ల మరమ్మత్తులకు అనేక ఇబ్బందులు పడుతున్నామని ట్యాంకర్ల యజమానులు వాపోతున్నారు. నగరంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన కాంట్రాక్టర్‌లకు సుమారు రూ.50కోట్ల నుంచి రూ.60 కోట్ల వరకు డబ్బులు చెల్లించాలి. అందులో కార్పొరేషన్‌లో అందుబాటులో ఉన్న జనరల్ ఫండ్ నుంచి ఆమోదం పొంది సిఫ్ఎంస్‌లో ప్రభుత్వం అనుమతి కోసం ఉంచిన డబ్బులే సుమారు రూ.24కోట్లు ఉంది. సుమారు ఏడాదిగాకి పైగా ఈ డబ్బుల చెల్లింపు వ్యవహారం పెండింగ్‌లో ఉంది. ప్రభుత్వం స్పందిస్తే వెంటనే ఈ డబ్బులు కాంట్రాక్టర్‌ల అకౌంట్‌కు జమ అయ్యే అవకాశం ఉంది. అప్పులు చేసి అభివృద్ధి కార్యక్రమాలకు పెట్టుబడి పెడుతున్న కొంత మంది కాంట్రాక్టర్‌లకు కొంత మేర ఊరట లభించనుంది.

**ప్రభుత్వం దృష్టిసారిస్తే మంచి రోజులే**

ప్రస్తుతం కార్పొరేషన్‌లో ఏ అభివృద్ధి పని చేయాలన్నా కాంట్రాక్టర్‌లు ముందుకు రావడం లేదు. కేవలం గ్రాంటు వర్క్‌లకే ప్రాధాన్యత ఇచ్చి పని చేస్తున్నారు. జనరల్ ఫండ్‌లో టెండర్లు పిలిచిన వందలాదిపనులు కాగితాలకే పరిమితమై ఉన్నాయి. ఈక్రమంలో జనరల్ ఫండ్ నుంచి చేపట్టాల్సిన పనులన్నీ దదాపు పెండింగ్ పడ్డాయి. స్టాంప్ డ్యూటి ద్వారా రావాల్సిన డబ్బులు, బిపిఎస్, ఎల్ఆర్ఎస్ ద్వారా రావాల్సిన డబ్బులు, సిఎఫ్ఎంస్‌లో నిలిచిపోయిన డబ్బులు సుమారు రూ.74కోట్లు ప్రభుత్వం చెల్లించినటయితే ఒంగోలుకు మంచిరోజులు వచ్చే అవకాశం ఉంది. ఈపాటికే స్థానిక ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ సూచనల మేరకు నగరంలో చేపడుతున్న పలు అభివృద్ధి, రోడ్లు విస్తరణ,సుందరీకరణ పనులు కొంతమేర పురోగతిలో ఉన్నాయి. ప్రభుత్వం చొరవ చేసి కార్పొరేషన్‌కు రావాల్సిన డబ్బులు విడుదలకు గ్రీన్ సిగ్నల్ ఇస్తే నగరంలో కీలకమైన అభివృద్ధి కార్యక్రమాలు పరుగులు పెట్టే అవకాశం ఉంది.

**ఉన్నతాధికారులకు నివేదించాం:**
**కె.వెంకటేశ్వరరావు, కమిషనర్**

ఒంగోలు కార్పొరేషన్‌కు రావాల్సిన డబ్బులు ప్రభుత్వం వద్ద పెండింగ్‌లో ఉన్న విషయాన్ని పలు మార్లు పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ ఉన్నత అధికారులు దృష్టికి తీసుకు వెళ్లాం. ప్రత్యేకించి స్టాంప్ డ్యూటీ కింద రావాల్సిన డబ్బులు విడుదల చేయాలని రిజిస్ట్రేషన్ శాఖలో ఉన్నత స్థాయి అధికారులతో కూడా సంప్రదింపులు జరిపాం. ప్రభుత్వం అనుమతి ఇవ్వనిదే వారు కూడా ఏమి చేయలేని పరిస్థితి ఉంది. స్టాంప్ డ్యూటి సొమ్ము. బిపిఎస్, ఎల్ఆర్ఎస్‌లో వచ్చిన ఆదాయం తాలుకా డబ్బులు. సిఫ్ఎంఎస్‌లో పెండింగ్‌లో ఉన్న జనరల్ ఫండ్ తాలుకా డబ్బులు విడుదలకు ప్రభుత్వం చొరవచేస్తే ప్రస్తుతం కార్పొరేషన్‌లో ఉన్న ఆర్థిక సమస్యలను అధిగమనించడానికి అవకాశం ఉంది.

## మహాశివరాత్రికి ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టాలి: ఎమ్మెల్యే

**మొదటి పేజీ తరువాయి** అదేవిధంగా భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించే గండదీపోత్సం సందర్భంగా కేవలం దీపాలు కలిగినవారిని అనుమతించి ఎటువంటి ప్రమాదాలు జరగకుండా పోలీసులు అధికారులు పర్యవేక్షణ చేయాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ సందర్భంగా కనిగిరి డీఎస్పీ సాయి ఈశ్వర్ యశ్వంత్ మాట్లాడుతూ భక్తులకు ఇబ్బందులు లేకుండా పోలీసు వారికి దేవస్థానం వారికి సహకరించి ఆధ్యాత్మిక వాతావరణంలో మహాశివరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుపుకోవాలని అదేవిధంగా పోలీసుశాఖ తరపున అవసరమైన సిబ్బందిని అందుబాటులో ఉంచి ప్రత్యేక భద్రతా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి, డిఎల్‌డిఓ కె.శ్రీనివాసరెడ్డి, కనిగిరి డిఎస్పీ పి.సాయి ఈశ్వర్ యశ్వంత్, పామూరు సిఐ యం.శ్రీనివాసులు, యస్ఐ యం.వెంకటేశ్వరనాయక్, విద్యుత్ అధికారులు ఉమాకాంత్, కృష్ణారెడ్డి, రమేష్, డిటి కె.వి.ప్రసాద్, దేవస్థానం ఈఓ శ్రీగిరిరాజ నరసింహాబాబు, ధర్మకర్త కె.చినఆదినారాయణ, మండల నాయకులు బొబ్బూరి రమేష్, బొమ్మనబోయిన వెంగయ్య, యన్.సి.మాలకొండయ్య, మన్నేపల్లి శ్రీనివాసులు, చెరుకుపల్లె వెంకటరెడ్డి, పలువురు నాయకులు, అధికారులు, దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు ఇరిగినేని తిరుపతినాయుడు వర్ధంతి

పామూరు, మేజర్‌న్యూస్: కనిగిరి మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ ఇరిగినేని తిరుపతి నాయుడు 9వ వర్ధంతి కార్యక్రమాన్ని నేడు నిర్వహిస్తున్నట్లు ఆయన కుటుంబ సభ్యులు తెలిపారు. బొట్లగూడూరు, మోపాడు గ్రామాల్లో వర్ధంతి వేడుకలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, ఇరిగినేని అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని వర్ధంతి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కుటుంబ సభ్యులు కోరారు.

## ఎంపీడీవోగా రామాంజనేయులు

టంగుటూరు, మేజర్‌న్యూస్: టంగుటూరు ఎంపీడీవోగా పనిచేస్తున్న దేవసేన కుమారి దీర్ఘకాలిక సెలవుపై వెళ్ళినందున జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు బి.రామాంజనేయులు టంగుటూరు ఎంపీడీవోగా( ఎఫ్ఏసి) బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ఎంపీడీవో రామ సుబ్బారావు, పలువురు అధికారులు పాల్గొన్నారు.



## పూర్వవిద్యార్థుల సహకారం అభినందనీయం



సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన సిఎస్‌పురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2000-2005 సంవత్సరం చదివిన పూర్వవిద్యార్థులు పాఠశాలకు సుమారు 35వేల రూపాయలు విలువ గల రెండు బీరువాలు, రెండు స్టీల్ గంగాళాలు మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు పాఠశాల సిబ్బంది మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి విద్యార్థులకు అవసరమైన మౌళిక వసతులు కల్పించడానికి చేస్తున్న సహకారం అభినందనీయమని ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులకు పాఠశాల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలువుతున్నట్లు అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు షేక్ ఖాదరున్నిసాబేగం, సీఆర్పీ సతీష్, పూర్వవిద్యార్థులు షేక్ వహీద్, మన్నేపల్లి చిరంజీవి, బి.శోభన్ బాబు, బి.జాన్ బాబు, షేక్ రహేన సుల్తాన్, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.


## .మహాశివరాత్రి ఏర్పాట్లు పరిశీలించిన అసిస్టెంట్ కమిషనర్

లింగసముద్రం, మేజర్‌న్యూస్: మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా మండలంలోని మొగిలిచర్ల గ్రామంలోని దత్తాత్రేయస్వామి దేవాలయం వద్ద ఏర్పాట్లను దేవాదాయ ధర్మాదాయ శాఖ, ప్రకాశం జిల్లా సహాయ కమీషనర్ పానకాలరావు పరిశీలించారు. బుధవారం ఆయన మొగిలిచర్ల వచ్చి దత్తాత్రేయ స్వామిని ప్రత్యేక పూజలు చేసి స్వామివారిని దర్శించుకు న్నారు. శ్రీ దత్తాత్రేయ స్వామి దర్శనానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం చేయుచున్న ఏర్పాట్లను పరిశీలించి వాళ్ళ సూచనలు సలహాలు ఇచ్చారు..భక్తుల రాక పోకలకు త్రాగునీటి సౌకర్యం ఏర్పాటు గురించి సూచనలు చేశారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా తీసుకోవలిసిన జాగ్రత్త ల గురించి శ్రీ దత్తాత్రేయ స్వామి మందిర వ్యవస్థాపక ధర్మకర్త పవని నాగేంద్రప్రసాద్‌కు పలు సూచనలు చేసారు. వారి వెంట కందుకూరు దేవాదాయ ధర్మాదాయ శాఖ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ వున్నారు.

## శివరాత్రికి ప్రతిష్ట బందోబస్తు : డిఎస్పీ

లింగసముద్రం, మేజర్‌న్యూస్: మహాశివరాత్రి సందర్భంగా లింగసముద్రం, మొగిలిచర్లలో జరిగే తిరుణాలకు ఎలాంటి సంఘటనలు చోటు చేసుకో కుండా ప్రతిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేస్తామని కందుకూరు డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ బాలసుబ్రహ్మణ్యం చెప్పారు. బుధవారం ఆయన మొగిలిచర్ల దత్తాత్రేయ స్వామి దేవాలయమును, లింగసముద్రంలోనే తిరుమనిశెట్టి కోటయ్య సమాధి వద్దా శివరాత్రి ఏర్పాట్లను పరిశీలించారు. మొగిలిచెర్ల శ్రీ దత్తాత్రేయ స్వామి మందిరం సందర్శించి.. మహా శివరాత్రి కి భక్తులకు క్యూ లైన్ లు ఏర్పాటు చేయాలని చెప్పారు. వాహన పార్కింగ్ మరియు ట్రాఫిక్ సజావుగా సాగడానికి తీసుకోవలసిన జాగ్రత్తల గురించి తగు సూచనలు వ్యవస్థాపక ధర్మకర్త పవని నాగేంద్ర ప్రసాద్ మరియు ఆలయ సిబ్బందికి వివరించారు. ఈయన వెంట ఎస్సై రాంబాబు ఉన్నారు

## వీఆర్ఏల సమ్మె నోటీస్



పంగులూరు, మేజర్ న్యూస్: 29 కార్మిక చట్టాలను రద్దుచేసి కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను తక్షణమే రద్దు చేయాలని కోరుతూ ఈ నెల 12వ తేదీన దేశవ్యాప్తంగా జరుగుతున్న సార్వత్రిక సమ్మెలో పాల్గొంటున్నామని వీఆర్ఏల సంఘం మండల అధ్యక్షులు కమలావిరయ్య తెలిపారు. ఈనెల 12వ తేదీ విధులకు హాజరు కామని తెలియజేస్తూ పంగులూరు మండల విఆర్వోలు సమ్మె నోటీసును డిప్యూటీ తాసిల్దారు అర్జున్‌కు బుధవారం అందజేశారు. వీఆర్ఏల పే స్కేల్ జీతాలు, ప్రమోషన్ లు , నామినీలను వీఆర్ఏలుగా గుర్తించడం, డీఏను జీవితంలో కలపటం, తదితర డిమాండ్లతో సమ్మెలో పాల్గొన్నట్టు నోటీసులో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏల సంఘం మండల అధ్యక్షులు కవల వీరయ్య, ఎం. భాగ్యలక్ష్మి, అన్నం నరసింహారావు, కే. సుబ్బారావు, కే. దైవ దినం,, సందిపోగు సోమమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# రూ.1.72 కోట్లతో జలజీవన్ మిషన్ పనులకు భూమిపూజ





రేపల్లె, మేజర్‌న్యూస్: గ్రామీణ కుటుంబాలలోని ప్రతి ఇంటికి కుళాయి ద్వారా రోజుకు 55 లీటర్ల స్వచ్ఛమైన తాగునీటిని అందించడం జల జీవన్ మిషన్ ప్రధాన లక్ష్యం అని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరులు అనగాని శివప్రసాద్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని గుడికాయలంక 64 లక్షలు కారుమూరు 54 లక్షలు పెనుమూడి పంచాయతీ పరిధిలో రావి అనంతవరంలో 54 లక్షలతో కోటి 72 లక్షల రూపాయలతో నిర్మించనున్న వాటర్ ట్యాంక్ మంచినీటి సరఫరా నిమిత్తం పనులకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా శివప్రసాద్ మాట్లాడుతూ గ్రామీణ జీవన ప్రమాణాలను మెరుగుపరచడమే కాకుండా, మహిళల కష్టాలను తగ్గిస్తుందన్నారు. ప్రతి గ్రామీణ కుటుంబానికి వ్యక్తిగత గృహ కుళాయి కనెక్షన్ల (ఎఫ్ హెచ్ టి సి) ద్వారా సురక్షితమైన తగినంత తాగునీటిని అందించడం లక్ష్యం అన్నారు. గ్రామీణ గృహాలకు, పాఠశాలలకు, అంగన్‌వాడీలకు, ఆరోగ్య కేంద్రాలకు సురక్షితమైన తాగునీటిని అందించడం ఇది కేవలం నీటి సరఫరా మాత్రమే కాదు, మహిళల కష్టాలను తగ్గించి, వారి ఆరోగ్యాన్ని జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కృష్ణా పశ్చిమ డెల్టా నీటి సంఘాల చైర్మన్ పంతాని మురళీధరరావు, రేపల్లె నియోజకవర్గం జనసేన సమన్వయకర్త మత్తి భాస్కర రావు, తహసిల్దార్ మోర్ల శ్రీనివాసరావు, ఆర్డబ్ల్యూఎస్ డీఈఈ పంతాని రామ్ కుమార్, రేపల్లె రూరల్ మండలం జనసేన అధ్యక్షులు రేపల్లె జానకి రామయ్య, యరగళ్ళ శ్రీనివాసరావు, యరగళ్ళ వీరయ్య, దాసరి ముని సుబ్బారావు, గ్రామ సర్పంచులు గుడి రమాదేవి అంకసుబ్బా రావు, దారా విజయ్, తెలుగుదేశం పార్టీ నాయకు లు కార్యకర్తలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## పార్టీకి నిస్వార్థ సేవ చేసిన నిజమైన యోధుడికి కన్నీటి వీడ్కోలు

తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని తాళ్లూరు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త ఇడమ కంటి శ్రీనివాసరెడ్డి అంతిమ యాత్ర నేడు విషాద వాతావరణంలో జరిగింది. గ్రామ ప్రజలు, పార్టీ నాయకులు, అభిమానులు భారీగా హాజరై చివరి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ ఇడమకంటి శ్రీనివాసరెడ్డి అంతిమ యాత్రలో పాల్గొని శ్రీనివాసరెడ్డి పార్థివ దేహానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. ఇడమకంటి శ్రీనివాసరెడ్డి పార్టీ పట్ల అపారమైన నిబద్ధతతో, ప్రజా సేవలో ముందుండే నాయకుడిగా పేరుపొందారని డాక్టర్ లలిత్ సాగర్ తెలిపారు. ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు, మండల పార్టీ అధ్యక్షుడు మేడగం వెంకటేశ్వర రెడ్డి, రాష్ట్ర నాటకళా పరిషత్ డైరెక్టర్ బొమ్మిరెడ్డి ఓబుల్ రెడ్డి, వైస్ ఎంపీపీ ఐ.వెంకటేశ్వర్ రెడ్డి, సొసైటీ అధ్యక్షుడు గొంది రమణారెడ్డి, వి.సుబ్బయ్య, ఆర్. వెంకట్రావు, పిన్నిక రమేష్, కైపు రామకోటిరెడ్డి, గొల్లపూడి వేణుబాబు, తాళ్లూరు గ్రామపార్టీ అధ్యక్షుడు వెంకా రెడ్డి, నారి పెద్ది కల్యాణ్, చక్రవర్తి, పుట్టా నరసింహారావు, వెలు గు సుబ్బారావు, కుమ్మిత వెంకట రెడ్డి, సాగర్, పెరిరెడ్డి, డానీ, రాయుడు, వై.కాశిరెడ్డి, నాగిరెడ్డి, తెలుగు దేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

## సేవకురాలిగా పార్టీ అభివృద్ధికి కృషి చేస్తా: ఆశారావు




ఒంగోలు కల్చరల్, మేజర్‌న్యూస్: బిజెపి రాష్ట్ర కార్యదర్శిగా నియమించిన బెల్లంకొండ విజయలక్ష్మికి ఏర్పాటు చేసిన అభినందన సభకు ఉమ్మడి ప్రకాశం జిల్లా బిజెపి ఉపాధ్యక్షురాలు హానం ఆశారావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆశారావు ప్రసంగిస్తూ పార్టీ కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తను బిజెపి పార్టీ గుర్తించి గౌరవిస్తుందని, అలాగే పార్టీ కోసం కష్టపడిన, ఎన్డీఏ విజయానికి కృషి చేసిన బెల్లంకొండ విజయలక్ష్మికి రాష్ట్ర కార్యదర్శి పదవి ఇవ్వటం వలన కార్యదర్శి పదవికే విలువ వస్తుందని తెలిపారు. రాష్ట్ర కార్యదర్శిగా నియమింపబడిన బెల్లంకొండ విజయలక్ష్మి ప్రసంగిస్తూ నాకు ఇచ్చిన రాష్ట్ర కార్యదర్శి పదవి అనేది ఒక పదవిగా భావించడం లేదని ఒక బాధ్యతగా స్వీకరించి, పార్టీ సేవకురాలిగా, ఉమ్మడి ప్రకాశం జిల్లాలో బిజెపి అభివృద్ధికి తాను శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు. బిజెపి రాష్ట్ర కార్యదర్శి బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర బిజెపి అధ్యక్షులు పివిఎన్ మాధవ్ వారికి, బిజెపి రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు నిషిదరాజ్‌కి, జిల్లా అధ్యక్షులు శ్రీ సేగ్గం శ్రీనివాసరావుకి, మాజీ జిల్లా అధ్యక్షుడు పి.శివారెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్వర్ణ రాజశేఖర్, పింగళి సంతోష్ కుమార్, స్వర్ణ కవిత, ఇలపావులూరి సాయి చరిత, షామ్మీర్, వసంత్, అనిల్ కుమార్, గుర్రం వెంకటసుబ్బమ్మ, కోటేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు. స్థానిక బిజెపి నాయకులు, కార్యకర్తలు బెల్లంకొండ విజయలక్ష్మిని ఘనంగా శాలువాతో సత్కరించారు.

## పుస్తకం జీవితానికి పెద్ద నేస్తం: మద్దుల శ్రీనివాసులు




పామూరు, మేజర్‌న్యూస్:పుస్తకం అనేది విద్యార్థి జీవితానికి పెద్ద నేస్తం అని దానిని ప్రేమించి చదివితేనే రేపటి భవిష్యత్తుకు బలమైన పునాదులు పడతాయి అని శ్రీ ఆదిత్య, రత్నం విద్యాసంస్థల కరస్పాండెంట్ మద్దుల శ్రీనివాసులు పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని అనిల్ గార్డెన్స్‌లో నిర్వహిం చిన శ్రీ ఆదిత్య, రత్నం ఇంటర్ కళాశాల ఫేర్వెల్ డే కార్యక్రమంలో ప్రసంగించారు. విద్యార్థి దశ నుంచే లక్ష్యాన్ని నిర్ణయించుకుని చదువును అలవాటు చేసుకోవాలని సూచించారు. చదువును బాధగా కాకుండా ఇష్టంగా చదివితే ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చన్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు సుదూర ప్రాంతాలకు వెళ్లి చదువుకోలేని పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని కష్టనష్టాలతోనే కళాశాలలను కొనసాగిస్తున్నామని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తే లక్ష్యంగా అనుభవ జ్ఞులైన అధ్యాపకుల ద్వారా నాణ్యమైన విద్యాబో ధన అందిస్తున్నామన్నారు. ఫేర్వెల్ డే వేడుకల కార్యక్రమంలో సీఐ మాకినేని శ్రీనివాసరావు, పామూరు, సిఎస్ పురం ఎంఈఓ కరుణ కుమా రి, ప్రసాద్, శ్రీ చైతన్య కళాశాల ప్రిన్సిపాల్ నాగరాజు, డిప్యూటీ ఎంపీడీవో హజరత్ అలీ, గుత్తి రమణయ్య, గుర్రం వెంకటేశ్వర్లు, విద్యా సంస్థల అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించాలి

సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: పదవతరగతి, ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల్లో విద్యార్థినలు ఎటువంటి ఒత్తిడికి గురికాకుండా ప్రశాంతంగా పరీక్షలువ్రాసి ఉత్తమ ఫలితాలు సాధించాలని ఎంఇఓ కొండారెడ్డి అన్నారు. బుధవారం స్థానిక కెజిబివిని సందర్శించి విద్యార్థినులతో ఎంఇఓ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఇఓ మాట్లాడుతూ ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయాలని ప్రభుత్వం అందించిన స్టడీమెటీరియల్ ఉపయోగించుకుని పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించాలని విద్యార్థినులు ఒత్తిడికి భయాందోళనకు గురికాకుండా ఉండాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఎంఇఓ కొండారెడ్డి,ప్రిన్సిపాల్ షేక్ రేష్మ, సిబ్బంది ఉన్నారు.

## పథకాలు కావాలంటే ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరి



పామూరు, మేజర్‌న్యూస్: ప్రభుత్వం అందించే పథకాల ద్వారా లబ్ధి పొందాలంటే రైతులు ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పక చేయించుకోవాలని మండల వ్యవసాయాధికారి అబ్రహం లింకన్ అన్నారు. బుధవారం మండలంలోని బొట్లగూడూరు, కంబాలదన్నె గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ, ఎరువుల రాయితీ, పంట ఉత్పత్తుల విక్రయాలు, అలాగే బ్యాంకుల నుంచి వ్యవసాయ రుణాలు పొందేందుకు ఫార్మర్ రిజిస్ట్రేషన్ కీలకమన్నారు. రిజిస్ట్రేషన్ లేకుంటే పథకాల ప్రయోజనాలు అందకుండా పోయే ప్రమాదం ఉందని రైతులు సత్వరమే ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో విఏఏలు ఎం.సుస్మిత, జి.రమా శారద, గ్రామాల రైతులు పాల్గొన్నారు.



## సరుకులు సక్రమంగా పంపిణీ చేయాలి

చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: రేషన్ డీలర్లు కార్డుదారులకు సక్రమంగా సరుకులు పంపిణీ చేయాలి అని తహసిల్దార్ సిహెచ్ పద్మావతి అన్నారు. బుధవారం ఆమె అధ్యక్షతన రెవెన్యూ కార్యాలయంలో మండల రేషన్ డీలర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఐ వి ఆర్ యస్ కాల్స్ పై కార్డుదారులకు అవగాహన కల్పించాలని డీలర్లకు సూచించారు. అలాగే ఒకటో తేదీ నుండి 15వ తేదీ వరకు తప్పనిసరిగా రేషన్ షాపు తెరిచి ఉంచాలని డీలర్లకు తెలిపారు. ఈ సమావేశంలో సి ఎస్ డి టి అబ్రహం, మండల రేషన్ డీలర్స్ అధ్యక్షులు నాగల పున్నారావు, జిల్లా అధ్యక్షులు రవిచంద్ర రెడ్డి, గంగా రత్తయ్య, రజిని మండల డీలర్లు పాల్గొన్నారు.




## ఉమామహేశ్వరరావుకు రూ.12 వేలు ప్రోత్సాహకం

వేటపాలెం, మేజర్‌న్యూస్: వేటపాలెం పట్టణానికి చెందిన గాత్రం ఉమామహేశ్వరరావు 45 ప్లస్ వయో విభాగంలో ఆల్ ఇండియా మాస్టర్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్2026లో ప్రతిభ కనబరిచి, థాయిలాండ్‌లో నిర్వహించనున్న అంతర్జాతీయ క్రీడా పోటీలకు ఎంపికయ్యారు. ఏప్రిల్‌లో జరగనున్న ఈ పోటీల్లో పాల్గొననున్న ఆయనకు పట్టభద్రుల సంఘం ఆధ్వర్యంలో రూ.12 వేల ప్రోత్సాహక చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు ప్రత్తి వెంకట సుబ్బారావు మాట్లాడుతూ, ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగుతూ క్రీడలను ప్రోత్సహిస్తున్న ఉమామహేశ్వరరావు సాధన అభినందనీయమన్నారు. యువత క్రీడల్లో ఆసక్తి పెంపొందించుకొని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో సంఘం సహాయ కార్యదర్శి నాగాంజనేయులు, సభ్యులు నున్నా శివప్రసాదరావు, ప్రత్తి శరత్‌బాబు, నాగరాజు, శేఖర్‌బాబు, శ్రీమన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.



## ఆర్‌సిఎం చర్చిలో లూర్దు మాత మహోత్సవం

కారంచేడు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన కారంచేడు గ్రామంలోని ఆర్ సి ఎం చర్చ్ నందు లూర్దు మాత మహోత్సవం తిరునాళ్ల కార్యక్రమం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా క్రైస్తవులు పెద్ద ఎత్తున చర్చి నందు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి గ్రామోత్సవం నిర్వహించారు అనంతరం దివ్య బలిపూజ నిర్వహించారు. ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా లూర్దు మాత మహోత్సవాలు ఘనంగా నిర్వహించుకున్నామని భక్తులు తెలిపారు. లూర్దు మాతకు ప్రత్యేక ప్రార్థనలు చేస్తారు.



## మహిళలు ఆర్థికాభివృద్ధి చెందాలి

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రభుత్వం కల్పిస్తున్న ఋణసౌకర్యం అవకాశాలతో పొదుపు సంఘాల మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని వెలుగు సిబ్బంది అన్నారు. బుధవారం స్థానిక వెలుగు కార్యాలయంలో ఆహార పదార్థాలు తయారు చేసి విక్రయంకు ఋణ సౌకర్యం మంజూరు చేసిన లబ్ధిదారులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎపియం యం.లక్ష్మీనారాయణ, వెలుగు సిసిలు ఎం.వి.నారాయణమ్మ, ఐ.మస్తాన్ రెడ్డి, టి.కాశయ్య, సిబ్బంది, లబ్ధిదారులు పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com
PRAKASAM ప్రకాశం | MARKAPURAM మార్కాపురం | BAPATLA బాపట్ల






# హుషారుగా అడుగులు.. అసెంబ్లీలో మన నేతలు

సూర్యప్రతినిధి, ఒంగోలు

చాలా రోజుల తర్వాత ప్రారంభమైన ఆంధ్రప్రదేశ్ బడ్జెట్ అసెంబ్లీ సమావేశాలు తొలిరోజే ఉత్సాహభరిత వాతావరణంలో ఆరంభమయ్యాయి. ముఖ్యంగా ప్రకాశం జిల్లా ఎమ్మెల్యేలు మంత్రులు, ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి సరదా సంభాషణల మధ్య అసెంబ్లీకి చేరుకోవడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఉదయం నుంచే అసెంబ్లీ ప్రాంగణం సందడిగా మారింది. మంత్రి నారా లోకేశ్ సహా పలువురు మంత్రులు, అధికార పార్టీ ఎమ్మెల్యేలు కలిసి అసెంబ్లీకి వచ్చిన దృశ్యాలు కనిపించాయి. ఆ సందడిలో ప్రకాశం జిల్లా ఎమ్మెల్యేలు కూడా చురుకుగా పాల్గొని, బడ్జెట్ సమావేశాలపై ఆశావహ చర్చలు సాగించారు. జిల్లాకు సంబంధించిన అభివృద్ధి అంశాలు, నిధుల కేటాయింపులపై పరస్పరం చర్చించుకుంటూ హాల్ వైపు వెళ్లిన దృశ్యాలు కనిపించాయి. సభ గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రసంగంతో ప్రారంభమైంది. ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల ప్రస్తావన మధ్య అధికార పక్షం తన అజెండాను స్పష్టంచేసింది. ఈ క్రమంలో ప్రతి పక్ష వైసీపీ సభ్యులు ప్రతిపక్ష హోదా అంశంపై నినాదాలు చేయడం, గవర్నర్ ప్రసంగాన్ని అడ్డుకునే ప్రయత్నం చేయడం రాజకీయ ఉద్రిక్తతకు దారితీసింది. కొద్దిసేపటికే వైసీపీ సభ్యులు వాకౌట్ చేశారు. ఈ పరిణామాల మధ్య కూడా ప్రకాశం జిల్లా ఎమ్మెల్యేలు సభలో క్రమ శిక్షణగా పాల్గొని, బడ్జెట్ సమావేశాల్లో జిల్లాకు ప్రాధాన్యత కల్పించాలని భావిస్తున్నట్లు తెలిసింది. సాగునీటి ప్రాజెక్టులు, రహదారి అభివృద్ధి, పరిశ్రమల ప్రోత్సాహం, తీరప్రాంత అభివృద్ధి, విద్యా,వైద్య రంగాల బలోపేతం వంటి అంశాలను ఈ సమావేశాల్లో ప్రస్తావించేందుకు వారు సన్నద్ధమవుతున్నట్లు సమాచారం.

ఇక అసెంబ్లీ చరిత్రలో తొలిసారిగా డిజిటల్ హాజరు వ్యవస్థ అమల్లోకి రావడం మరో ప్రత్యేకతగా నిలిచింది. ఫేషియల్ రికగ్నిషన్ ఆధారంగా సభ్యులు సభలో కూర్చొని ఉన్నప్పుడే హాజరు నమోదయ్యే విధానం ప్రవేశపెట్టారు. దీనిపై సభ్యుల్లో ఆసక్తికర చర్చ జరిగింది. లాబీలో స్పీకర్ అయ్యన్నపాత్రుడు మీడియాతో సరదాగా వ్యాఖ్యానిస్తూ, “11వ తేదీ 11 మంది వచ్చి 11 నిమిషాలే ఉన్నారు” అంటూ చేసిన చమత్కారం చర్చనీయాంశమైంది. మొత్తం మీద బడ్జెట్ సమావేశాల తొలిరోజు రాజకీయ వేడి, ఉత్సాహం, నవీన మార్పులతో సాగింది. ఈ నేపథ్యంలో ప్రకాశం జిల్లా ఎమ్మెల్యేలు జిల్లాకు అధిక నిధులు, ప్రాధాన్యత తీసుకురావాలనే లక్ష్యంతో ఏకాభిప్రాయంగా ముందుకు సాగాలని సంకల్పించినట్లు స్పష్టమైంది. రాబోయే రోజుల చర్చల్లో జిల్లా సమస్యలు బలంగా వినిపించే అవకాశం ఉందని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి.

ఉమ్మడి ప్రకాశం జిల్లాకు చెందిన అధికార పార్టీ ఎమ్మెల్యేలు అందరూ సభకు హాజరయ్యారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూటమి ఎమ్మెల్యేలందరూ సభకు ఖచ్చితంగా హాజరుకావాలని, క్రమశిక్షణ పాటించాలని ఆదేశించారు. జిల్లాలోని వైసీపీ ఎమ్మెల్యేలు పార్టీ నిర్ణయం మేరకు సభకు హాజరై, గవర్నర్ ప్రసంగం ప్రారంభం కాగానే నిరసన వ్యక్తం చేసి బయటకు వచ్చారు.

# పిడుగురాళ్ల - రామాయపట్నం రైల్వేలైనుకు ప్రతిపాదన

## దర్శి, అద్దంకి, ఒంగోలు మీదుగా ప్రయాణించేలా మంత్రి గొట్టిపాటి, ఎంపి మాగుంట ప్రయత్నం

సూర్యప్రతినిధి, ఒంగోలు



పిడుగురాళ్ల నుంచి రామాయపట్నం వరకు నిర్మాణం చేపట్టబోయే నూతన రైల్వేలైనును దర్శి, అద్దంకి, ఒంగోలు మీదుగా నిర్మాణం చేపట్టే విధంగా ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి ప్రయత్నం చేస్తున్నారు. ప్రకాశం, పల్నాడు జిల్లాల్లో వెళ్లే విధంగా కొత్తగా ఏర్పాటు అయ్యే ప్రతిపాదిత ఈ రైల్వే లైనును దర్శి, అద్దంకి, ఒంగోలు మీదుగా వేయడం వలన గ్రానైట్ పరిశ్రమలకు మరింత ఊతం రావడంతో పాటు రెండు జిల్లాలకు రైలు ప్రయాణం మరింత ఉపయుక్తంగా ఉంటుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇదే విషయాన్ని పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి, నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు దృష్టికి కూడా తీసుకెళ్లారు. ఈ మేరకు మంత్రి గొట్టిపాటి చొరవతో కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు ఇద్దరు ఎంపీలు బుధవారం వినతిపత్రం సమర్పించారు. అద్దంకి మీదుగా పిడుగురాళ్ల, రామాయపట్నం పోర్టుకు నూతన రైల్వేలైను మంజూరు చేయడంతో పాటు సికింద్రాబాద్ నుంచి కనిగిరి వరకు కొత్త డెమో రైలును కూడా నడపాలని ఎంపీలు కోరారు. అదే విధంగా అమృత్ భారత్ స్కీం కింద మంజూరైన రైల్వేస్టేషన్లను త్వరితగతిన పూర్తి చేయాలని ఎంపీలు విజ్ఞప్తి చేశారు.

# శివరాత్రికి కట్టుదిట్టమైన భద్రత



**భక్తులు, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పోలీసు బందోబస్తు**

**ట్రాఫిక్ నియంత్రణ, వాహనాల పార్కింగ్‌పై ప్రత్యేక దృష్టి**

**ప్రకాశం జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజు**

ఒంగోలు, మేజర్‌న్యూస్ : మహాశివరాత్రి పండుగ సందర్భంగా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ప్రముఖ దేవాలయాలు, శైవక్షేత్రాలు వద్ద నిర్వహించే తిరునాళ్ళు, రథోత్సవాలు, ఘాట్లు, తీర ప్రాంతాల వద్ద పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు బుధవారం పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. ప్రముఖ శివాలయాలకు దర్శనానికి, తిరునాళ్ల సందర్భంగా అధిక సంఖ్యలో విచ్చేసే భక్తులు, ప్రజలకు ఎటువంటి భద్రతా లేదా ట్రాఫిక్ అంతరాయం కలగకుండా ముందస్తుగా ట్రాఫిక్ మళ్లింపు ప్రణాళిక రూపొందించి, పార్కింగ్ ఏర్పాట్లు సమర్థవంతంగా అమలు చేయాలని ఎస్పీ ఆదేశించారు.

భక్తులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా స్వామివారి దర్శనం చేసుకునే విధంగా ఆలయ ప్రవేశ మార్గాలు, క్యూ లైన్లు, ఎంట్రీ, ఎగ్జిట్ గేట్ల వద్ద పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని సూచించారు. అలాగే అత్యధిక సంఖ్యలో భక్తులు దర్శనార్థం వస్తారు కావున తొక్కిసలాటకు గాని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా, అసాంఘిక శక్తులకు తావు లేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని పోలీసు అధికారులకు తెలియజేశారు. శివాలయాలు, ఘాట్లు, తీర ప్రాంతాల వద్ద భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పోలీసు అధికారులు మరియు సిబ్బందితో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా అవసరమైన మేరకు ఫ్లెక్సీలు, సైన్ బోర్డులు, ఎంట్రీ, ఎగ్జిట్ సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని తెలిపారు. సాంకేతికతను పూర్తిగా వినియోగించుకుంటూ డ్రోన్ కెమెరాలు, సీసీ కెమెరాల ద్వారా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే దేవాదాయ, రెవిన్యూ శాఖల అధికారులు, ఇతర సంబంధిత శాఖల సమన్వయం, సహాయ సహకారాలతో ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పండగ కార్యక్రమాలు ప్రశాంత వాతావరణంలో సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మహాశివరాత్రి సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ఉన్న శివాలయాలకు భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున, భక్తులు పోలీసు శాఖ సూచనలు తప్పనిసరిగా పాటించి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. పండుగ రోజున ప్రజలు ఏదైనా అనుకోని సంఘటనల గురించి సమాచారం తెలిపేందుకు కంట్రోల్ రూమ్ ఏర్పాటుకు చర్యలు చేపట్టాలన్నారు. పోలీసుశాఖకు సందర్శకులు సహకరించాలని, అనుమానాస్పద వ్యక్తుల కదలికలు ఏమైనా ఉంటే స్థానిక పోలీసు వారికి గాని లేదా 112/100 నంబర్లకు గాని తెలియపరచాలని ఎస్పీ ప్రజలను కోరారు.

# ముక్తినూతలపాడులో జేసి కల్పనాకుమారి పర్యటన

## ముస్లింలకు స్మశానభూమి కేటాయించేందుకు స్థల అన్వేషణ

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలు మండలం ముక్తినూతలపాడు గ్రామంలోని సర్వే నెంబర్ – 15లో ఉన్న ప్రభుత్వ స్థలాన్ని జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి బుధవారం పరిశీలించారు. ఈ గ్రామంలో ముస్లింలకు స్మశాన భూమిని కేటాయించే విషయంపై ఆమె పర్యటించారు. ఇక్కడ ముస్లింలకు స్మశాన స్థలం కేటాయించడం కోసం స్థలాన్ని అన్వేషించేందుకు జాయింట్ కలెక్టర్, ఆర్డీవో, మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ ఈఈ, సర్వే శాఖ సహాయ సంచాలకులు, ఇరిగేషన్ ఎస్.ఈలతో జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా ఒక కమిటీని నియమించారు. ఈ నేపథ్యంలో జాయింట్ కలెక్టర్ గ్రామంలో పర్యటించారు. ఆమె వెంట సంబంధిత ఉన్నతాధికారులు ఉన్నారు.



# నేడు సత్య సాయిబాబా దివ్యజ్యోతి యాత్ర

ఒంగోలు కల్చరల్, మేజర్‌న్యూస్: భగవాన్ సత్యసాయిబాబా దివ్యజ్యోతి యాత్ర భారతదేశమంతా పర్యటిస్తూ గురువారం ఒంగోలు మంగమూరు రోడ్డు జడ్పీకాలనీలో సత్యసాయి మందిరానికి చేరుతుంది. సత్య సాయిబాబా మందిరం నుంచి ర్యాలీగా బయలు దేరుతుంది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రాజాబాబు పాల్గొంటున్నారని మందిర కన్వీనర్ కోడెల శ్రీనివాస రావు, శ్రీ సత్యసాయి సేవా సమితి ప్రతినిధులు తెలియజేశారు.

# మంచినీటి పథకాల టెండర్ల అవకతవకలపై విచారణ

## అవకతవకలపై డిప్యూటీ సీఎం, కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన గుత్తేదారులు

## ప్రాథమిక విచారణ అనంతరం ఎస్ఈని ప్రభుత్వానికి సరెండర్ చేసిన కలెక్టర్

## పూర్తిస్థాయిలో విచారణకు ఆదేశించిన కలెక్టర్ - విచారణ చేసిన త్రిసభ్య కమిటీ

దర్శి, మేజర్‌న్యూస్: దర్శి నియోజకవర్గ పరిధిలో ఉన్న రక్షిత మంచినీటి పథకాల నిర్వహణ పై జరిగిన లోపాలపై బుధవారం అధికారుల కమిటీ క్షేత్రస్థాయిలో పర్యటించి, విచారణ చేశారు. వివరాల్లోకి వెళితే... నియోజకవర్గంలో ఉన్న చందవరం, తాళ్లూరు, కురిచేడు, దరిశి, ముండ్లమూరు ఐదు రక్షిత మంచినీటి పథకాలలో చోటు చేసుకున్న టెండర్ల ప్రక్రియలో జరిగిన అవకతవకలపై ప్రస్తుతం నిర్వహిస్తున్న గుత్తేదారులు రాష్ట్ర డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, జిల్లా కలెక్టర్ రాజబాబుకు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదుపై ప్రాథమికంగా విచారణ చేసిన జిల్లా కలెక్టర్, జిల్లా గ్రామీణ నీటి సరఫరా



పర్యవేక్షక ఇంజనీర్ బాలశంకరును ప్రభుత్వానికి సరెండర్ చేశారు. అంతేగాక అగ్రిమెంట్లో చోటు చేసుకున్న లోపాలపై పూర్తిస్థాయిలో విచారణ జరపాలని జిల్లా కలెక్టర్ ముగ్గురు ఉన్నతాధికారులతో కూడిన త్రి సభ్య కమిటీని ఏర్పాటు చేశారు. ఆ కమిటీ బుధవారం దర్శి నియోజకవర్గంలో ఉన్న రక్షిత మంచినీటి పథకం ల ను సందర్శించి అక్కడ పనిచేస్తున్న ఇంజనీరింగ్ అధికారులను, నిర్వహణలో ఉన్న గుత్తేదారున్ని, పనిచేస్తున్న సిబ్బందిని విచారించచారు. త్రిసభ్య కమిటీ దర్శి నియోజకవర్గ ప్రత్యేక అధికారి జూన్సన్,,జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వరరావు, మార్కాపురం పంచాయతీరాజ్ ఈఈ వేణుగోపాల్ రెడ్డి విచారణ చేశారు.

# మధ్యాహ్న భోజనం తనిఖీ చేసిన ఫుడ్ కమిషన్ సభ్యులు



అద్దంకి, మేజర్‌న్యూస్: ప్రభుత్వం విద్యార్థులకి కోసం ప్రవేశపెట్టిన డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని పక్కాగా అమలు పరచాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఫుడ్ కమిషన్ సభ్యులు ఇందేల. లక్ష్మీరెడ్డి చెప్పారు. బుధవారం అద్దంకి లోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల, బాలికల ఉన్నత పాఠశాల ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఫుడ్ కమిషన్ సభ్యులు లక్ష్మీరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకి మంచి పౌష్టికాహారం అందించాలని మెనూలో కోడి గుడ్డు ,బెల్లం చిక్కీ ఆకుకూరలతో కూడిన పప్పు, కూరగాయలతో వండిన కూర వంటివి ఉన్నాయని ఆయన తెలిపారు. పేదరికం చదువుకి అడ్డుగా ఉండకూడదని ఇటువంటి పథకాలు ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. విద్యార్థులకి భోజనం వడ్డించి ఆయన కూడా రుచి చూసి బాగుందన్నారు. బాలురు ఉన్నత పాఠశాలలో స్టాక్ రూమ్ పరిశు భ్రంగా ఉంచాలని ,స్టాక్ రూమ్ లో సైన్స్ ల్యాబ్ కి సంబంధించిన కెమికల్స్ అక్కడ ఉండటం గమనించి వెంటనే అవి తీయాలని ఆ కెమికల్స్ వాటిపైన పడితే ప్రమాదమని వారికి చెప్పారు. రెండు పాఠశాలలలో భోజనం బాగుందని ఆయన కితాబిచ్చారు. విద్యార్థులతో భోజనం విషయమై ఆరా తీశారు. పాఠశాలల ప్రధానోపా ధ్యాయులతో ఆయన ప్రభుత్వం ప్రవేశపెట్టిన మెనూ తప్పక పాటించాలని ,భోజనం విద్యార్థుల కి వడ్డించే ముందు మీరు తిని చూశాకే వారికి వడ్డించాలని ఆయన చెప్పారు. అనంతరం సింగరకొండ వద్ద బాలికల గురుకుల పాఠశా లను ఆయన తనిఖీ చేశారు. మధ్యానం విద్యార్థులకి అం దించే భోజనాన్ని పరిశీలించారు. ఈ పర్యట నలో ఆయన వెంట డి.ఎస్.వో పద్మ శ్రీ, డి.ఎం సివిల్ సప్లైస్ అధికారి వరలక్ష్మి, జిల్లా గురుకులాల అధికారి జయ, సమగ్ర శిక్ష జిల్లా బాలిక సంరక్షణ అధికారి హేమలత, ఫుడ్ సేఫ్టీ అధికారి సంశీర్ ఖాన్ తదితర అధికారులు పాల్గొన్నారు.



## విద్యుత్తు అధికారుల విస్తృత తనిఖీలు

కర్లపాలెం, మేజర్‌న్యూస్: విద్యుత్ శాఖ విజిలెన్స్ విభాగం , ఆపరేషన్ విభాగం ఆధ్వర్యంలో బాపట్ల జిల్లా పర్యవేక్షనాధికారి ఆంజనేయులు ఆదేశాలతో కర్లపాలెం సెక్షన్ లో విస్తృత తనిఖీలు నిర్వహించారు. 25 మంది అధికారులు 150 మంది సిబ్బంది 72 బృందాలుగా ఏర్పడి 4890 సర్వీస్ లను తనిఖీలు చేశారు. అనుమతించిన లోడు కంటే అదనపులోడు వాడుతున్న 361 మందిని గుర్తించి రూ. 9.89 లక్షలు, అనుమతి ఇచ్చిన కేటగిరీలో కాక ఇతర కేటగిరీలో విద్యుత్ వాడుచున్న ఎనిమిది మందికి రూ. 62000, విద్యుత్ చౌర్యం చేస్తున్న 21 మందికి రూ. 1.07 లక్షలు అపరాధ రుసుము విధించారు.విజిలెన్స్ ఎగ్జిక్యూటివ్ ఎం. భాస్కర్ రావు , ఆపరేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీ జి.భాస్కరరావు లు మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా విద్యుత్ వినియోగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. తనిఖీల్లో బాపట్ల డిఇ టి. శ్రీనివాసరావు, చెరుకుపల్లి డి ఈ సురేష్, రేపల్లె డి ఈ శ్యామ్ సుధాకర్, చుండూరు డి ఈ రాజశేఖర్ బాబు, విద్యుత్ విజిలెన్స్ డి ఈ శ్రీ విజయ శ్రీనివాస్ , బాపట్ల డివిజన్ పరిధిలోని ఏఈలు సిబ్బంది పాల్గొన్నారు.



## నగేష్ కుటుంబానికి పలువురు సాయం

కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలం చింతాయపాలెం పంచాయతీ రాళ్లచెరువుకు చెందిన నక్క నగేష్ కు మంగళవారం అకస్మాత్తుగా గుండె నొప్పి రావడంతో బాపట్ల ఏరియా హాస్పిటల్ కు తరలించారు చేరుకునే లోపే మృతి చెందిన విషయం తెలిసినదే.ఎంపీడీఓ అద్దురి శ్రీనివాసరావు మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం,డెత్ సర్టిఫికెట్ అందజేశారు.త్వరితగతిన మృతుని భార్యకు పెన్షన్ మంజూరు చేయిస్తామన్నారు.జనసేన పార్టీ బాపట్ల సమన్వయ కర్త నామన శిమన్నారాయన,జడ్పీటీసీ పిట్ల వేణుగోపాల్ రెడ్డి,నాగరాజుపాలెం గ్రామ సర్పంచ్ మస్తాన్ బి ఖాసీం దంపతులు ఆర్థిక సాయం చేశారు.

## మన్నే చౌదరిని సత్కరించిన పెదకృష్ణంరాజు



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: ప్రముఖ ఆధ్యా త్మికవేత్త మైనేని సత్యనారాయణ చౌదరి (భీమయ్య) ను,డాక్టర్ కొలనువాడ పెద్ద కృష్ణం రాజు ఘనంగా సత్కరించారు.పెంటపాడు మం డలం,అలంపురం గ్రామం నందు శ్రీ వెంకట రమణ చారిటబుల్ ట్రస్టు వారు(డా.కొల నువాడ పెదకృష్ణం రాజు)తలపెట్టిన శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవాలయనకు సాదు, గో,అశ్వ, గజ,భూశాంతి మహా యజ్ఞము నిర్వహించారు. 50 మంది పీఠాధిపతులు, స్వా మీజీలు ,గణపతి, మహా సుదర్శన, ధన్వంతరి, శ్రీరుద్ర, చండీ, సర్వదేవతా ఆవాహన,అర్చన కృతువును చేశారు.చతుర్వేద పారాయణా,60 మంది వేద పండితులతో నవ కుండాత్మకా హో మములు, యజ్ఞములతో మరియు పలు సాం స్కృతిక కార్యక్రమాలు జరిగాయి.ఇందులో పలువురు ప్రముఖులు,రాజకీయవేత్తలు,ముఖ్య అతిథిలుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా పలువురు ఆధ్యాత్మికవేత్తలను సన్మానిం చారు. పెదకృష్ణం రాజు చేతుల మీదుగా మైనేని సత్యనారాయణ చౌదరిని సన్మానం చేశారు.



## 'ఆధార్ సెంటర్‌ను సద్వినియోగం చేసుకోండి'

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: భట్టిప్రోలు గ్రామపంచా యతీ ఏరియాలోని అద్దేపల్లి సచివాలయం నందు ఆధార్ సెంటర్ నూత నంగా ప్రారంభించబడినదని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా తెలిపారు.బుధవారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ ఆధార్ కేంద్రం నందు ఆధార్ లోని మార్పులు,చేర్పులు,ఆధార్ ఉన్నతీకరణ, బయోమెట్రిక్ అప్డేట్ చేయుట తదితర పనులను అద్దేపల్లి గ్రామ సచివాలయం నందు చేయబడుచున్నవన్నారు.ఇటీవల జిల్లా కలెక్టర్ చే నూతనంగా అద్దేపల్లి గ్రామ సచివాలయము నందు ఈ ఆధార్ కేంద్రాన్ని మంజూరు చేసినట్లు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా తెలిపారు.గతంలో గ్రామపంచాయతీ కార్యాలయంలో ఉన్న ఆధార్ సెంటర్లో సిబ్బంది బదిలీపై వెళ్లిన నేపథ్యంలో కొద్దికాలం ఆధార్ సెంటర్ కు ఇబ్బంది కలిగిందన్నారు. పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని స్థానిక శాసనసభ్యులు నక్క ఆనంద్ బాబు ద్వారా జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లిన నేపథ్యంలో అద్దేపల్లి గ్రామ సచివాలయంలో అర్హులైన సిబ్బంది ఉన్న కారణంగా ఈ ఆధార్ సెంటర్ ను తిరిగి మంజూరు చేసినట్లు సాయిబాబా తెలిపారు.

## ఆయుష్ శాఖ ప్రాంతీయ ఉపసంచాలకులుగా శేఖర్‌రాజు



కర్లపాలెం, మేజర్‌న్యూస్: యోగ యునాని సిద్ధ హోమియోపతి (ఆయుష్) శాఖ జోన్ 3 ప్రాంతీయ ఉపసంచాలకు లుగా డాక్టర్ శేకరరాజును ప్రభుత్వం నియమించింది.ఈ మేరకు కమిషనర్ ఆయుష్ ఉత్తర్వులు వెలువరించారు. నూతన బాధ్యతలు చేపట్టిన డాక్టర్ శేఖర్ రాజును ఆంధ్ర ప్రదేశ్ గజిటెడ్ ఆఫీసర్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడుఆయుష్ మాన్ ఆరోగ్య మందిర్ పేరలీ వైద్యాధికారి డాక్టర్ సిద్ధార్థ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సం దర్భంగా డాక్టర్ శేఖర్ రాజును డాక్టర్ సిద్ధార్థ పలువురు వైద్యాధికారులతో కలిసి దుశాలు వాతో సత్కరించి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ సిద్ధార్థ బృందం ఆయుష్ శాఖలో పలు సమస్యలపై వినతి పత్రా న్ని అందజేశారు బాపట్ల జిల్లాఆయుష్ ఆఫీసర్ తో పాటుగా కొత్తగా ఏర్పడిన జిల్లాలలో డిస్టిక్ ఆయుష్ ఆఫీసర్ పోస్టులను నియమించ వలసి ఒదిగా, జోన్ పరిధిలో ఖాళీగా ఉన్న పారా మెడి కల్ పోస్టులు ఎఫ్ ఆర్ ఎస్ లో వున్న ఇబ్బందు లు, సెలవులు సమస్యలను పరిష్కరించాల్సింది గా కోరారు. కార్యక్రమం లో డాక్టర్ ఆర్ శ్రీని వాస్,డాక్టర్ మాధురి, డాక్టర్ ప్రదీప్ కార్యాలయ సూపరింటెండెంట్ కోటేశ్వరమ్మ ఉన్నారు



## సార్వత్రిక సమ్మెకు యుటిఎఫ్ మద్దతు

అద్దంకి, మేజర్‌న్యూస్: కేంద్ర ప్రభుత్వం నూతనంగా తయారుచేసిన లేబర్ కోడ్ చట్టాలకు వ్యతిరేకంగా రేపు దేశవ్యాప్తంగా కార్మిక కర్షక సంఘాలు చేస్తున్న సార్వత్రిక సమ్మెకు మద్దతు తెలుపుతూ అద్దంకి యుటిఎఫ్ సంఘ ఆధ్వర్యంలో భవాని సెంటర్ నుండి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సంఘ నాయకులు మాట్లాడుతూ కార్మిక సంక్షేమాన్ని పెంపొందించాల్సిన ప్రభుత్వాలు కార్మికుల హక్కులను కాలరాయటం శోచనీయమన్నారు. క్రేంద్ర ప్రభుత్వం చేసిన లేబర్ కోడ్ చట్టాలను వెనక్కి తీసుకోవాలని నాయకులు కోరారు. కార్యక్రమంలో యుటిఎఫ్ సంఘ నాయకులు బాబురావు, బి.వి రత్నం, బి పూర్ణచంద్రరావు, సోమేపల్లి హనుమంతరావు, కందుల గంగాధర్, బి చంద్రశేఖర్, మువ్వా శ్రీనివాసరావు, ఇట్టా రామారావు, పి కృష్ణారావు, ఆంజనేయులు, ఐజాక్, శ్రీనివాస్ సీఐటీయూ నాయకులు తంగిరాల వెంకటేశ్వర్లు, ఆదం పాల్గొన్నారు.



## మహాశివరాత్రి ఉత్సవాల పాంప్లెట్ ఆవిష్కరణ

అద్దంకి, మేజర్‌న్యూస్: మండలంలోని మనికేశ్వరం గ్రామంలో వెంచేసి ఉన్న శ్రీ మల్లేశ్వర స్వామి దేవస్థానంనందు రాబోవు మహాశివరాత్రి మహోత్సవం సందర్భంగా బుధవారం ఆలయం వద్ద సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి అద్దంకి తహసిల్దార్ శ్రీ చరణ్, అద్దంకి సీఐ సుబ్బరాజు, పంచాయితీ, విద్యుత్, హెల్త్ సంబంధిత అధికా రుల పాల్గొన్నారు. కార్యక్రమంలో ముందుగా మహాశివరాత్రి ఉత్సవాల పాంప్లెట్లు ఆవిష్కరించారు. దేవస్థానం తరపున భక్తులకు ఉచిత ప్రసాదం త్రాగునీరు అన్నదాన కార్యక్రమం చేనున్నట్లు ఈవో వాసు తెలిపారు. గ్రామస్తులు లగ్గిశెట్టి అంజయ్య, కరిముల్లా మొదలగు వారు పాల్గొన్నారు .

## బాపట్ల విశ్రాంతి ఉద్యోగుల నూతన కమిటీ ఏర్పాటు



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల విశ్రాంతి ఉద్యోగుల సంఘం నూతన కార్యవర్గం బుధ వారం ఎన్నికలు బాపట్ల ఎన్జీ హోమ్ లో ఏకగ్రీ వంగా జరిగాయి ఎన్నిక అధికారిగా శ్రీ బత్తుల బ్రహ్మ రెడ్డి ఎన్నికల పరిస్థితిలుగా బాపట్ల జిల్లా ఏపీఎస్ జి.ఆర్ ఈ అధ్యక్షులు ఏకాంబేశ్వరరావు బాబు నిర్వహించారు నూతన కమిటీ కార్యవర్గంలో సభ్యులచే ఎన్నికల అధికారి ప్రమాణ స్వీకారం చేయించారు నూతన కమిటీ అధ్యక్షులుగా రిటైర్డ్ తాసిల్దార్ ఎం సిద్దయ్య కార్యదర్శిగా కె రామకృష్ణారావు కోసా కోరిక సిహెచ్ చిత్రం అధ్యక్షులు ఎన్ శ్రీనివాసరావు పీవీ ప్రసాద్ ఉపాధ్యక్షులు సిహెచ్ శ్రీరామ్ శర్మ ఎం ఆర్ విజయకుమార్ పి వెంకటేశ్వర్లు డి శ్రీనివాస్ మూర్తి సహాయ కార్యదర్శి కే కాళిదాస్ ఈ సింగారావు పి సుబ్బారావు డి సీతారామిరెడ్డి ఎన్నిక కాబడ్డారు నూతన కార్యవర్గాన్ని బాపట్ల జిల్లా సీనియర్ సిటిజన్ అధ్యక్షులు జి వి బ్రహ్మం బాపట్ల జిల్లా ఏఎస్ చైర్మన్ సిహెచ్ సురేష్ బాబు జనరల్ సెక్రెటరీ రజినీకాంత్ కార్యదర్శులు ఓంకార్ మరియు ఆర్టీసీ ఎంప్లాయిస్ అసోసియేషన్ సభ్యులు రజిని అభినందనలు తెలిపారు, తాలూకా యూనిట్ గౌరవ అధ్యక్షులు వైవి నరసింహారావు ఎంపికైనారు కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు రావూరి నరసింహారావు వర్మ ,వైవి నరసింహారావు లను సన్మానించడం జరిగిందని కమిటీ నిర్వాహకులు తెలియజేశారు.

## నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

చిన్నగంజాం, మేజర్‌న్యూస్: చిన్నగంజాం సబ్ స్టేషన్ పరిధిలో గురువారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్తు లైన్ల మరమ్మత్తుల కారణంగా చిన్నగంజాం, కొత్తపాలెం, మూలగానివారి పాలెం, రాజుబంగారుపాలెం గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని ఏఈ,ఎల్. బ్రహ్మం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు ఈ అంతరాయానికి సహకరించవలసిందిగా ఆయన కోరారు.

## స్వర్ణ పోర్టల్‌లో ఇంటి పన్ను చెల్లించాలి

కర్లపాలెం, మేజర్‌న్యూస్: ఇంటి పన్నును నూరు శాతం వసూలు చేయాలని ఎంపీడీఓ అద్దురి శ్రీనివాసరావు అన్నారు. కర్లపాలెం పంచాయతీ లో పంచాయతీ సిబ్బంది తో కలసి ఇంటి పన్నులు వసూలు కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ సంవత్సరం నుంచి ఆన్ లైన్ చేయడం వల్ల ప్రజలందరూ ఇంటి పన్నును స్వర్ణ పంచాయతీ పోర్టల్ లో కట్టాలని తెలియజేశారు.రశీదు కూడా ఆన్ లైన్ లోనే వస్తుందన్నారు. ఈ నెల 15 లోపు అందరూ ఇంటి పన్ను చెల్లించాలని కోరారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీఓ పద్మావతి, పంచాయతీ జూనియర్ అసిస్టెంట్ కళ్యాణ్ ,పృధ్వి తదితరులు పాల్గొన్నారు.

# నాగేశ్వరరావు కుటుంబాన్ని పరామర్శించిన కలెక్టర్

సూర్యప్రతినిధి, బాపట్ల

గుండెపోటుతో మృతి చెందిన కర్లపాలెం మండలం చింతాయపాలెం పంచాయతీ రాళ్లచెరువు సమీపంలో నివాసం ఉంటున్న నిరుపేద నక్కా నాగేశ్వరరావు కుటుంబాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి పరామర్శిం చారు. రాళ్లచెరువు సమీపంలో గుడిసెలు వేసు కుని జీవనం సాగిస్తున్న ఎస్టీ యానాది కుటుం బాల నివాస ప్రాంతాలను బుధవారం ఆయన పరిశీలించారు. నాగేశ్వరరావు మృతితో రోదిస్తున్న ఆ కుటుంబాన్ని ఓదార్చారు. ఆ కుటుంబంతో కొంత సమయం గడిపారు. వారి స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. నిరుపేద కుటుంబాలను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని భరోసా ఇచ్చారు. ఆ కుటుంబానికి రెడ్ క్రాస్ సంస్థ ద్వారా నిత్యవసర సరుకులు, దుస్తులు, ఒక బస్తా బియ్యం, కూరగాయలు, కిచెన్ కిట్లు, దుప్పట్లు, రగ్గులు,




టార్పాలిన్ పట్టలను కలెక్టర్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. మిగిలిన నాలుగు కుటుంబాలకు కిచెన్ కిట్లు, దుప్పట్లు, రగ్గులు, టార్పాలిన్ పట్టలను కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు. పంట కాల్వలో చేపలు వేట, పొలాలలో ఎలుకలు పట్టి జీవనం సాగించే నాగేశ్వరరావుకు రోజుకు రూ.300 ల నుంచి రూ.400లు సంపాదించే వాడని కుటుంబ సభ్యులు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. కాల్వ గట్టు సమీపంలోనే గుడిసెలు వేసుకుని జీవనం సాగిస్తున్నట్లు వివరించారు. ఇద్దరు కుమార్తెలకు వివాహం చేయగా, కుమారుడు నాగేంద్రబాబు డిగ్రీ తృతీయ సంవత్సరం విద్యనభ్యసిస్తున్నాడని ఆయనకు చెప్పారు. గుండె పోటు రావడంతో మృతి చెందడం, వైద్యం కొరకు ఆసుపత్రికి, పేదరికంతో ద్విచక్ర వాహనంపై తరలింపుపై ఆయన ఆరా తీశారు. ఏ సమస్య వచ్చినా, ఇబ్బంది వచ్చినా, నేను మీకు ఉన్నాను, నేరుగా కలెక్టర్ దృష్టికి తీసుకురావచ్చు, ఫిర్యాదు చేయవచ్చని ఆయన కోరారు. మృతి చెందిన నాగేశ్వరరావు మరణ ధ్రువీకరణ పత్రాన్ని సదరు కుటుంబ సభ్యులకు అందజేశారు. వితంతు పింఛన్ మంజూరు చేస్తామని తెలిపారు. ఆ కుటుంబాలకు నివాస స్థలాలు, గృహాలు మంజూరు చేయాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. ఆయన వెంట ఆర్డిఓ పి గ్లోరియా, జిల్లా ఎస్టీ సంక్షేమ శాఖ అధికారి అబ్బులు, తహసిల్దార్ శ్రీదేవి తదితరులు ఉన్నారు.




## దేవస్థానానికి పది సిమెంట్ బల్లలు వితరణ

అద్దంకి, మేజర్‌న్యూస్: అద్దంకి మండలం సింగరకొండ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానం వద్ద పాలకమండలి అధ్యక్షులు చుండూరి మురళీ సుధాకర్ రావు వారి బాబాయి, చిన్నమ్మ సూర్యనారాయణ, లక్ష్మీ కుమారి ల జ్ఞాపకార్థం 35వేలు విలువచేసే 10 సిమెంట్ బలలను వితరణ చేశారు. అన్నదానానికి వచ్చే భక్తులకు ఇబ్బంది లేకుండా కూర్చుని భోజనం చేయుటకు వీలుగా 10 బల్లలు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలక మండలి సభ్యులు గొర్రెపాటి పద్మజ ,సురేషు బాబు, కోనంకి సుబ్బారావు, ఆకుల కోటేశ్వరరావు కోటేశ్వరమ్మ, ఆంజనేయులు, సునీత, బత్తుల చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ఘంటసాల జయంతి వేడుక

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: స్వామి వివేకానంద విగ్రహ కమిటీ ఆధ్వర్యంలో గానగంధర్వుడు మధుర గాయకుడు స్వాతంత్ర సమరయోధుడు ఆంధ్రప్రదేశ్ అవతరణ కారకులు ఘంటసాల వెంకటేశ్వరరావు జయంతిని భట్టిప్రోలు మినీ ట్యాంక్ బండ్ వద్ద బుధవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి వారిని స్మరించుకొని కార్యక్రమాన్ని జరిపారు.ఈ కార్యక్రమంలో ఉమామహేశ్వరరావు,చందులూరి రామ కోటేశ్వరరావు, రావూరి సత్యనారాయణమూర్తి ఘంటసాల జీవిత విశేషాలు వివరిస్తూ కొనియాడారు.ఈ కార్యక్రమంలో చిదంబరం,శివప్రసాద్, జిలాని,రాజా,నందం వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.



## తిరునాళ్ల ఆహ్వాన పత్రికను అందించిన ఆర్యవైశ్య సంఘం

చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: ఈనెల 15వ తేదీన మహా శివరాత్రి సందర్భంగా అమతులూరు మండలం గోవాడ గ్రామంలో వేచేసి యున్న శ్రీ బాలకోటేశ్వర స్వామి తిరణాల మహోత్సవం సందర్భంగా ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో సమారాధన కార్యక్రమం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంత్రివర్యులు అనగాని సత్యప్రసాద్, సోదరులు అనగాని శివప్రసాద్ రావాలని బుధవారం కమిటీ అధ్యక్షులు కొత్త మాసు సాంబశివరావు, సభ్యులు ఆహ్వాన పత్రికను ఆయనకు అందించారు.

## శ్రీ చెన్నకేశవస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్లు



పిట్టలవనిపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని చందోలు గ్రామంలో ప్రసిద్ధిగాంచిన వైష్ణవాలయమైన శ్రీ చెన్నకేశవ స్వామి వారి దేవస్థానములో ఈనెల 27వ తేదీ ఏకాదశి నుండి జరిగే శ్రీ స్వామివారి బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవముగా నిర్వహించాలని ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ యెండూరి సాయి గుప్తా తెలిపారు.ఈ స్వామివారి కళ్యాణోత్సవాల సందర్భంగా వివిధ ప్రాంతాల నుండి అనేకమంది భక్తులు ఆలయానికి విచ్చేయుదురు భక్తులకు అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు నిర్వహిస్తున్నామని ఆలయంలో జరుగు వివిధ కార్యక్రమాల గురించి ట్రస్ట్ బోర్డ్ సభ్యులకు దేవస్థానం కార్యనిర్వహణాధికారి వివరించారు.శ్రీ స్వామివారి దేవస్థానములో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు భక్తకోటి సహాయ సహకారాలు అందించాలని ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ ఒక ప్రకటనలో కోరారు. ఆలయంలో దేవదాయ శాఖ సిజిఎఫ్ నిధులు వెచ్చించి ఆలయంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని దాతలు 5000 పైబడి విరాళములు ఇచ్చిన వారి పేర్లు శిలాఫలకం మీద ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆలయ ఈ.ఓ జి నరసింహమూర్తి అన్నారు.ఆలయంలో జరుగుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలను ట్రస్ట్ బోర్డ్ సభ్యులు అర్చక స్వాములు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారని ఈవో తెలిపారు.

## వ్యవసాయ ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ క్యాంపు



బాపట్ల, మేజర్‌న్యూస్: డాక్టర్ ఎన్టీఆర్ వ్యవసాయ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు ఎన్ఎస్ఎస్ క్యాంపు జాతీయ సేవా పథకంలో భాగంగా ఇంజనీరింగ్ విద్యార్థిని విద్యార్థులు ఎన్ ఎస్ ఎస్ స్పెషల్ క్యాంప్ కొత్తపాలెం గ్రామము, చెరుకూరు గ్రామాలలో బుధవారం నుండి 17వ తేదీ వరకు ఈ క్యాంపు జరుగుతుంది . ఈ ప్రత్యేక శిబిరాన్ని అసోసియేట్ డీన్ డాక్టర్ డి డి స్మిత్ కొత్తపాలెం పంచాయతీ సర్పంచ్ పాలపర్తి సంపూర్ణమ్మ, చెరుకూరి పంచాయతీ సర్పంచ్ పాలేటి వీరయ్య, ముఖ్య అతిథులుగా విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రత్యేక శిబిరాన్ని ప్రారంభించారు. కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ డి డి స్మిత్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వ్యవసాయ ఇంజనీరింగ్ ఆఖరి సంవత్సర విద్యార్థులుతో ఒక వారం పాటు ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం నిర్వహిస్తామని ఈ సంవత్సరం ఈ గ్రామాలలో ఏంచుకొని ఈ క్యాంపు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ గ్రామాలలో వారం రోజులపాటు నిర్వహించే వివిధ కార్యక్రమాలను వివరించారు. ప్రతి విద్యార్థి సేవా తత్వం అలవర్చుకోవాలని విద్యార్థులు అందరూ కూడా ఈ వారం రోజులు గ్రామ ప్రజలు రైతులతో కలివిడిగా ఉంటూ వారి వ్యవసాయ అనుబంధ సమస్యలు ఏమైనా ఉంటే వాటికి తగిన సూచనలు కళాశాల అధ్యాపకులను అడిగి రైతులకు చెప్పాలన్నారు. ముఖ్య అతిథులుగా విచ్చేసిన పాలపర్తి సంపూర్ణమ్మ, పాలేటి వీరయ్య, మా గ్రామాలను ఎంచుకోవటం చాలా సంతోషకరమని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ గ్రామాల్లో స్థితిగతులను తెలుసుకొని మాక్కూడా తెలియజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తపాలెం గ్రామస్తులు కల్లం సింగారెడ్డి, కుసుమం వెంకట రెడ్డి కళాశాల సిబ్బంది డాక్టర్ జి రవిబాబు డాక్టర్ కల్లం వెంకట సుబ్బరామిరెడ్డి ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్లు డాక్టర్ డి విజయ్ కుమార్ డాక్టర్ ఎన్ అశోక్ కుమార్ ఫైనల్ ఇయర్ విద్యార్థులు పాల్గొన్నారు.



## యాఫ్ లెర్నింగ్ పై శిక్షణ

కర్లపాలెం, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లాలోని ప్రత్యేక అవసరాలు కలిగిన చిన్నారుల వివరాలను యాఫ్ లెర్నింగ్ చేసేందుకు బాపట్ల మున్సిపాల్ హైస్కూల్ కు వచ్చిన కేరళ ఉపాధ్యాయులు కర్లపాలెం ఇందిరానగర్ లోని భవిత సెంటర్ ను సందర్శించారు.విద్యార్థుల పురోగతిని పరిశీలించి తల్లిదండ్రులతో సంభాషించారు.ఈ కార్యక్రమంలో యాఫ్ లెర్నింగ్ ఇవ్వటానికి కేరళ నుంచి వచ్చి బాపట్ల మునిసిపల్ హైస్కూల్లో జిల్లా మొత్తంలో ఉన్న సహిత విద్య రిసోర్స్ పర్సన్ లకు స్పెషల్ స్కూల్ అసిస్టెంట్లకు శిక్షణ ఇవ్వటానికి వచ్చారు. కర్లపాలెం మండలం భవిత సెంటర్ ను సందర్శించారు.ఈ కార్యక్రమంలో జీవన్, జ్యోతి , సహిత విద్య సమన్వయకర్త మట్ట జోష్న, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు డి. శైలజ,ఎం.లక్ష్మీ భవాని, భవిత సెంటర్స్ ఉపాధ్యాయులు నరాల శెట్టి లక్ష్మీ ప్రసన్న, చెన్నుబోయిన చందన, ఆయా సుజాత, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## బధిరుల ఆశ్రమ పాఠశాలకు వితరణ

అద్దంకి, మేజర్‌న్యూస్: అద్దంకి లోని సింగారకొండ రోడ్డు లో గల భదిరుల ఆశ్రమ పాఠశాల కు బ్యాంకు విశ్రాంత ఉద్యోగి తాళ్లూరి బాబురావు వారి మనుమరాలు మిజు పుట్టినరోజు సందర్భంగా దివ్యంగ చిన్నారుల మధ్య కేక్ కట్ చేసి భోజనం ఏర్పాటు చేసి బదిరుల ఆశ్రమ పాఠశాలకు బెంచీలు మరియు అవసరమైన కుర్చీలను వితరణగా అందించారు. అనంతరం పాఠశాలలోని దివ్యంగ చిన్నారులకు భోజనం వసతి ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా తాళ్లూరు బాబురావు మాట్లాడుతూ తను ఈ పాఠశాలలోని విద్యార్థులను చూసినప్పుడల్లా వీరికి తోడ్పడాలని తన మనసులో బలంగా ఉంటుందని అంతే గాక తన సహకారం పాఠశాలకు ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. తమ మనుమరాలి పుట్టినరోజు వేడుకను పాఠశాలలో జరిపించడం ఆనందంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భదిరుల పాఠశాల నిర్వాహకురాలు పూనూరి ఆరోగ్యం, ప్రిన్సిపల్ సురేంద్రబాబు, సిబ్బంది నవీన్, ధైర్యం తదితరులు పాల్గొన్నారు.

# నేటి దేశ వ్యాప్త బంద్‌ను జయప్రదం చేయండి

మార్టూరు, మేజర్‌న్యూస్: కేంద్ర ప్రభుత్వం అమలు పరుస్తున్న ప్రజా వ్యతిరేక చట్టాలకు నిరసనగా నేడు దేశ వ్యాప్తంగా నిర్వహించ నున్న భారత్ బందును జయప్రదం చేయాలని కార్మిక, కర్షక, ప్రజాసంఘాల నాయకులు పిలుపు టనిచ్చారు. ఈ సందర్భంగా వారు బుధవారం బ్యాంకులు, ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు,షాపులు, దుకాణాలలో కర పత్రాలు పంచుతూ ప్రచారం నిర్వహించారు. మార్టూరు, యద్దనపూడి మండలాలకు చెందిన అంగన్ వాడి మరియు ఆశా కార్యకర్తలు, రైతులు,కార్మికులు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి వద్ద నుండి మండల తహసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ గా బయలు దేరి ప్రదర్శన నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. ఆయా వర్గాల ప్రజలు బందులో విరివిగా పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిఐటియు, రైతు



సంఘం నాయకులు, బత్తుల హనుమంతరావు, వై. రాం బాబు, వీరవల్లి కృష్ణమూర్తి, బి.సూరిబాబు పాల్గొన్నారు.

# టిబి వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహార ఫుడ్, కిడ్స్ వితరణ

రేపల్లె, మేజర్‌న్యూస్ : పేద ప్రజలకు సహాయం చేసేందుకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరులు అనగాని శివప్రసాద్ కోరారు బుధవారం స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో చీరాల వాడరేవు లు లో ప్రసిద్ధిగాంచిన శ్రీ రామానంద సరస్వతి స్వామీజీ వారి దివ్య ఆశీస్సులతో రామానంద ట్రస్ట్ వాడరేవు వారి ఆర్థిక సహకారంతో జాతీయ క్షయ వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా రేపల్లె ప్రాంతంలోని ఎన్టీ ఇపి ప్రోగ్రాంలో రిజిస్టర్ అయిన 50 మంది వ్యాధిగ్రస్తులకు పోషకాహారం ప్యాకెట్లు అందజేశారు ఈ సందర్భంగా శివప్రసాద్ మాట్లాడుతూ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న కార్యక్రమాలు అభినందనీయమని అన్నారు. రెడ్ క్రాస్ చైర్మన్ డాక్టర్ వసంతశీ వీర రాఘవయ్య మాట్లాడుతూ పేదలకు సేవ చేసేందుకు దాతల సహకారంతో ఎన్నో సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని






సహకరిస్తున్న ప్రతి దాతకు ఇండియన్ రెడ్ క్రాస్ తరఫున ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ప్రతి నెల ట్రస్టు ద్వారా 50 మంది వ్యాది గ్రస్తులకు పోషకాహారం అందిస్తున్నమని తెలిపారు. కార్యక్రమంలో ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ ఎన్ బి రాజేంద్రప్రసాద్ ,హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ సభ్యులు డాక్టర్ ముమ్మల మేని రమేష్, వేణు, కృష్ణ పశ్చిమ డెల్టా నీటి సంఘాల చైర్మన్ పంతాని మురళీధరరావు,మత్తి భాస్కరరావు, గుర్రం మురహరి రావు, పట్ల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మేక రామకృష్ణ, హాస్పిటల్స్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పృథ్వి గణేష్ డాక్టర్ చైతన్య,మిగతా వైద్య సిబ్బంది, రెడ్ క్రాస్ రెడ్ క్రాస్ సిబ్బంది ఎన్ టి ఇ పి అడిషనల్ డీఎంహెచ్వో డాక్టర్ సోమలా నాయక్, డి పి సి ప్రపోలత , పి పి యం కార్తీక్ , ఎస్ టి ఎస్ జి వెంకటేశ్వరావు,హెచ్ ఎస్ జి చక్రధర్, బిహెచ్వి శ్రీధర్, గాలిబ్, అన్నపూర్ణ రెడ్ క్రాస్ కమిటీ సభ్యులు కరిముల్లా, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## 'లడ్డూ వివాదంపై రాజకీయాలు చేయడం తగదు'



నిజాంపట్నం, మేజర్‌న్యూస్ : తిరుమల లడ్డూ వివాదాన్ని అడ్డం పెట్టుకుని కూటమి ప్రభుత్వం రాజకీయాలు చేయడం తగదని వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి యార్లగడ్డ మదన్ మోహన్ గౌడ్ విమర్శించారు. బుధవారం ఆయన మాట్లాడుతూ దేవుడితో రాజకీయాలు చేయడం వల్ల ప్రపంచవ్యాప్తంగా హిందువుల మనోభావాలు దెబ్బతింటాయని అన్నారు. సిట్, సీబీఐ నివేదికలు వచ్చిన తరువాత కూడా తప్పుడు ప్రచారాలు కొనసాగించడం సరికాదన్నారు. తిరుమల లడ్డూ ప్రసాదంలో జంతు కొవ్వు కలిసినట్లు ఎలాంటి ఆధారాలు లేవని, ఈ విషయాన్ని సుప్రీంకోర్టు కూడా స్పష్టం చేసిందని పేర్కొన్నారు. హిందువుల మనోభావాలను గాయపరిచేలా వ్యాఖ్యలు చేయవద్దని అత్యున్నత న్యాయస్థానం సూచించిన విషయాన్ని గుర్తుచేశారు. ప్రభుత్వంపై ఎవరైనా మాట్లాడితే కేసులు పెట్టి జైలుకు పంపుతున్నారని ఆరోపించారు. ప్రజా సమస్యలు, విద్యార్థుల ఫీజుల వంటి అంశాల నుంచి దృష్టి మళ్లించేందుకే రోజుకో కథ చెబుతున్నారని విమర్శించారు. ఆధారాలు లేకుండా అసత్య ప్రచారాలు ఆపాలని, పూర్తి స్థాయి విచారణ చేపట్టి నిజాలు వెల్లడించాలని డిమాండ్ చేశారు.అబద్ధపు ఆరోపణలు మానేసి ప్రజల సమస్యల పరిష్కారంపై దృష్టి సారించాలని కూటమి ప్రభుత్వాన్ని కోరారు.




## మెడికల్ అండ్ ఫార్మా మాఫియాపై యుద్ధం: సిపిఐ

బాపట్ల, మేజర్‌న్యూస్: కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రాష్ట్ర సమితి మెడికల్ అండ్ ఫార్మా మాఫియా పై ఫిబ్రవరి 14వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమం కార్యక్రమాలు చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై యుద్ధం ప్రకటించింది. ఫార్మా పరిశ్రమలు కార్పొరేట్ ఆసుపత్రుల నిరంతర దోపిడీపై నాసిరకం మందులు జనరిక్ అధిక ధరల ఫార్మా మాఫియా ఆగడాలకు అడ్డుకట్ట వేయాలని అద్దె సర్టిఫికెట్లతో ఫార్మసిస్టులు లేకుండా మందుల అమ్మకానికి నిరసనగా ప్రైవేటు ప్రభుత్వ రంగ వైద్య సంస్థల్లో అడుగడుగునా పేరుకుపోయిన అవినీతికి వ్యతిరేకంగా మెడికల్ కాలేజీ ల ప్రైవేటీకరణ పిపిపి విధానానికి వ్యతిరేకంగా ప్రైవేటు వైద్య కళాశాలలో ఏట 300 కోట్లకు పైగా స్టైఫండ్ ఎగవేత పై ఫార్మసీ మెడికల్ డెంటల్ నర్సింగ్, పారా మెడికల్ కౌన్సిళ్ల అవినీతిపై పోరాడాలని ప్రజారోగ్యం ప్రభుత్వ బాధ్యత రాజ్యాంగం హక్కు ప్రజలకు అందుబాటులో నాణ్యమైన ఆరోగ్య సేవలో,మందులు అందించేందుకు మెడికల్ మాఫియాను అరికట్టేందుకు ప్రతి ఒక్కరు కదిలి రావాలని సిపిఐ పార్టీ బాపట్ల జిల్లా సమితి పిలుపునివ్వడం జరిగింది. బుధవారం సిపిఐ కార్యాలయంలో గోడ పత్రిక ఆవిష్కరిచారు. కార్యక్రమంలో సిపిఐ బాపట్ల పట్టణ కార్యదర్శి మామిడి బత్తుల అశోక్ పార్టీ నాయకులు కీర్తి వెంకటేష్ కంచర్ల జాన్సన్ గోపిరాజు ఎలుక కొండలు పాల్గొన్నారు.



## 'కూటమి ప్రభుత్వం రాజ్యాంగ విగ్రహాలు పెట్టాలని చూస్తుంది '

బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల లోని హైవే 216 రోడ్డు దగ్గర ఉన్న స్థలం లో గత ప్రభుత్వం డాక్టర్ వై యస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాన్ని పెట్టాలని మాజీ శాసన సభ్యులు శంకుస్థాపనచేయడం జరిగింది. బుధవారం పట్టణంలోని వైఎస్ఆర్సిపి కార్యాలయంలో వైసిపి నాయకులు మాట్లాడుతూ నేషనల్ హైవే ఈ రోడ్డు చీరాల నుండి రేపల్లె, బాపట్ల నుండి కర్లపాలెం వెళ్ళే మార్గంలో కూడలి కాబట్టి ఆ ప్రదేశాన్ని నో కన్స్ట్రక్షన్ జోన్ గా ప్రకటిస్తున్నామని (ఎం ఓ ఆర్ టి హెచ్ ) తెలియజేయడం జరిగింది. అనాడు కొంత మంది హైకోర్టులో పిటిషన్ వేయడం కూడా జరిగింది. నేషనల్ హైవే అధికారులు ఆనాడువైయస్సార్ సిపి పనులు ఆపవలసిందిగా కోరారు. ఈకా ర్యక్రమంలో వై యస్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బాపట్ల జిల్లా వై యస్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు. కోకి రాఘవ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి చేజర్ల నారాయణరెడ్డి, బాపట్ల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఏడుకొండల రెడ్డి, బాపట్ల జిల్లా యూత్ అధ్యక్షులు కొక్కిలి గడ్డ చెంచయ్య, జిల్లా స్పోక్స్ పర్సన్ గవిని కృష్ణమూర్తి, మాజీ ఎంపీటీసీమచ్చ శ్రీనివాస్ రెడ్డి, బాపట్ల ఎస్సీ సెల్ అధ్యక్షులు జోగి రాజా, బాపట్ల పట్టణ ఎస్టీ సెల్ అధ్యక్షులు గోపి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.




## వెట్టిచాకిరి నిర్మూలనకు కృషి చేయాలి

కర్లపాలెం, మేజర్‌న్యూస్: వెట్టి చాకిరీ వ్యవస్థ నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎంపీడీఓ అద్దురి శ్రీనివాసరావు అన్నారు. భారతదేశంలో మానవ హక్కుల పరిరక్షణలో ఒక కీలక మైలురాయి అయిన వెట్టి చాకిరీ కార్మిక వ్యవస్థ రద్దు చట్టం 1976 అమలులోకి వచ్చి జూబ్లీ సంవత్సరం పూర్తయింది.దీనిని పురస్కరించుకొని సొసైటీ ఫర్ ఇంటిగ్రేటెడ్ రూరల్ డెవలప్మెంట్, బాపట్ల వారి ఆధ్వర్యంలో కర్లపాలెం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ అద్దూరి శ్రీనివాసరావు గోడ ప్రతులను ఆవిష్కరించి, మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఈఓపిఆర్డి శ్రీనివాసరావు, ఏవో రజిని,సొసైటీ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ ( సిఫార్డ్ ) కోఆర్డినేటర్ బడుగు కిషోర్, కౌన్సిలర్ యమ్.నాగరాజు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆజాద్ పాఠశాలకు ఎస్‌బిఐ చేయూత



బాపట్ల, మేజర్‌న్యూస్: పట్టణంలోని ఇస్లాంపేట ఆజాద్ మున్సిపల్ మోడల్ ప్రాథమిక పాఠశాల నందు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రాంతీయ శాఖ తెనాలి వారు తమ (సిఎస్ఆర్) కార్పొరేట్ సామాజిక బాధ్యతలో భాగంగా 2025-26 సంవత్సరంకు గాను సుమారు ఐదు లక్షల రూపాయల విలువగల సామాగ్రి బుధవారం అందజేశారు. తెనాలి బ్రాంచ్ రీజినల్ మేనేజర్ వివి జగదీష్ ఆర్వో వాటర్ ఫిల్టర్ ప్లాంట్ ను కంప్యూటర్లు ,ఇంటిగ్రేటెడ్ ఫ్లాట్ ప్యానల్స్,విద్యా సంబంధ వస్తువులను ఆవిష్కరించిరు ఈ కార్యక్రమం ఉద్దేశించి జగదీష్ మాట్లాడుతూ విద్యార్థులలో బ్యాంకుల పట్ల మంచి అవగాహన కలిగి ఉండాలని సమాజానికి దేశానికి బ్యాంకుల అందిస్తున్న సేవలు గూర్చి విద్యార్థులకు తెలిపారు. పాఠశాల విద్యార్థులు ఆలపించిన గేయాలను పద్యలను ఆసక్తిగా తిలకించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రధానోపాధ్యాయులు పురం వెంకట సాంబశివరావు మాట్లాడుతూ SBI వారి చేయూతకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో SBI ప్రాంతీయ శాఖ మేనేజర్ జగదీష్, హెచ్ఆర్ మేనేజర్ ఎం తిరుమ లేశ్వరరావు గారు బాపట్ల మెయిన్ బ్రాంచ్ మేనేజర్ వి ఆనంద్ బాబు, డి విజయ్ కుమార్ ఆర్ ప్రేమ్ కుమార్ తో పాటు ప్రధాన ఉపాధ్యాయులు పురం వెంకటసాంబశివరావు ఉపాధ్యాయులు బి శివ రామకృష్ణ బి కోటేశ్వర రావు బి విజయ చంద్రబాబు ఆర్.డి. మల్లేశ్వర రావు పి.వి.రమణ తదితరులు పాల్గొన్నారు.

## రోటరీ క్లబ్ ఆఫ్ బాపట్ల విద్యార్థునలకు స్లో సైక్లింగ్ పోటీలు



బాపట్ల మేజర్‌న్యూస్: రోటరీ క్లబ్ ఆఫ్ బాపట్ల ఆధ్వర్యంలో పట్టణంలోని విజయలక్ష్మిపురం రోటరీ కళ్యాణ మండపం దగ్గర నాలుగు రోజుల ఆటల పోటీలలో, రెండవ రోజు బుధవారం విద్యార్థులకు స్లో సైక్లింగ్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా రోటరీ అధ్యక్షుడు వేజండ్ల శ్రీనివాసరావు మాట్లాడుతూ యువజన వారోత్సవాలలో భాగంగా రెండవ రోజు రోటరీ మండపం నందు వివిధ స్కూల్స్ విద్యార్థునలకు స్లో సైక్లింగ్ పోటీలు నిర్వహించడం జరిగింది. సీనియర్లు స్లో సైక్లింగ్ పోటీలలో ఫస్ట్ ప్రైజ్ పి. గీతిక లిటిల్ ఏంజెల్స్ హైస్కూల్ సెకండ్ ప్రైజ్ పి.వాణి బాపట్ల పబ్లిక్ హైస్కూల్ థర్డ్ ప్రైజ్ జి.లాస్య శ్రీ లిటిల్ ఏంజెల్స్ హైస్కూల్ జూనియర్స్ పోటీలలో స్లో సైక్లింగ్ లో ఫస్ట్ ప్రైజ్ అద్వైత అక్షర విద్యా భవన్ సెకండ్ ప్రైజ్ అక్షర లిటిల్ ఏంజెల్స్ హైస్కూల్ థర్డ్ ప్రైజ్ యు. కార్తిక లిటిల్ ఏంజెల్స్ పబ్లిక్ స్కూల్ వారు గెలుపొందడం జరిగింది. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ బాపట్ల కార్యదర్శి కొత్త ఆంజనేయ వరప్రసాద్, కోశాధికారి కొత్త సుబ్బారావు, యువజన వారోత్సవాలు చైర్మన్ ఎస్ రమేష్ బాబు, ఇ. హరిబాబు, సీనియర్లు బుర్లె రామసుబ్బారావు, కొల్లా శ్రీనివాసరావు, వెంకటేశ్వర రావు, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం అన్ని విధాలుగా అదుకుంటుంది: కలెక్టర్



కర్లపాలెం, మేజర్‌న్యూస్: గుండెపోటుతో మృతి చెందిన కర్లపాలెం మండలం చింతాయపాలెం పంచాయతీ రాళ్లచెరువు సమీపంలో నివాసం ఉంటున్న నిరుపేద నక్కా నాగేశ్వర రావు కుటుంబాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ పరామర్శించారు.రాళ్లచెరువు సమీపంలో గుడిసెలు వేసుకుని జీవనం సాగిస్తున్న ఎస్టీ యానాది కుటుంబాల నివాస ప్రాంతాలను బుధవారం ఆయన పరిశీలించారు. నాగేశ్వరరావు మృతితో రోదిస్తున్న ఆ కుటుంబాన్ని ఓదార్చారు. ఆ కుటుంబంతో కొంత సమయం గడిపారు. వారి స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. నిరుపేద కుటుంబాలను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని భరోసా ఇచ్చారు. ఆ కుటుంబానికి రెడ్ క్రాస్ సంస్థ ద్వారా నిత్యవసర సరుకులు, దుస్తులు, ఒక బస్తా బియ్యం, కూరగాయలు, కిచెన్ కిట్లు, దుప్పట్లు, రగ్గులు, టార్పాలిన్ పట్టలను కలెక్టర్ చేతుల మీదుగా పంపిణీ చేశారు.



## చింతగుంపల గ్రామంలో ఉచిత వైద్యశిబిరం

చిన్నగంజాం, మేజర్‌న్యూస్: ఎమ్మెల్యే ఏలూరు సాంబశివరావు, గ్రామ సర్పంచ్ యార్లగడ్డ సత్యనారాయణ ల ఆధ్వర్యంలో బుధవారం చిన్నగంజాం మండలం చింతగుంపల గ్రామంలో ఎన్టీఆర్ బొమ్మ వద్ద ఒంగోలు కిమ్స్ హాస్పిటల్ వారిచే, ఉచితవైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్యశిబిరం నందు కంటికి సంబంధించిన పరీక్షలు నిర్వహించారు. ఈసీజీ, బిపి, షుగర్ పరీక్షల నిర్వహించి, గుండె, కిడ్నీ పేషెంట్లకు తగు సూచనలు చేశామని కిమ్స్ హాస్పిటల్ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ షేక్ రఫీ తెలిపారు. నూతనంగా క్యాన్సర్ హాస్పిటల్ నిర్మించి క్యాన్సర్ కూడా చికిత్స అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. 240 మందికి పైగా ఈ సందర్భంగా చికిత్స పొందారని ఆయన తెలిపారు. రోగ నిర్ధారణ జరిగిన 55 మంది పేషెంట్లకు ఒంగోలు కిమ్స్ హాస్పిటల్ నందు ఆరోగ్యశ్రీ, ఈఎస్ఐ, ఈ హెచ్ ఎస్, ఈసిహెచ్ఎస్, రైల్వే, ఎఫ్ సి ఐ కార్డుల ద్వారా ఉచితంగా ఆపరేషన్ నిర్వహిస్తామని ఆయన తెలిపారు. ఈ ఉచిత వైద్య శిబిరం నందు డాక్టర్ రామాంజనేయులు, ఆప్తమాట్రిక్స్ ప్రేమ్ కుమార్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం | MARKAPURAM మార్కాపురం | BAPATLA బాపట్ల




## రైతులు ఏపిఎంఎస్ యాప్‌ను సద్వినియోగం చేసుకోవాలి

పంగులూరు, మేజర్‌న్యూస్: మండలంలోని నూజెళ్లపల్లి, చందలూరు గ్రామాల్లో వ్యవసాయ అధికారి డి.సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు . రైతు మరియు కౌలు రైతు తప్పనిసరిగా ఫిబ్రవరి 20వ తారీకు లోపు పంట నమోదు చేయించుకోవాల్సిందిగా కోరారు. పంట నమోదు చేయించుకోవడం వల్ల ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో మద్దతు ధరకు అమ్ముకోవచ్చని మరియు ప్రకృతి వైపరీత్యాలు వల్ల పంట నష్టం జరిగితే నష్టపరిహారం పొందవచ్చునని తెలిపారు. తదుపరి రైతులు స్వయంగా పంట నమోదు చేసుకునే విధానాన్ని వివరించి ఏపీఎంఎస్ యాప్ లో ప్రతి ఒక్కరూ డౌన్‌లోడ్ చేసుకోవాల్సిందిగా కోరారు. రైతు గుర్తింపు కార్డు నెంబర్ కొరకు రిజిస్టర్ చేసుకోవాల్సిందిగా కోరారు.

## ఇంటి పన్నులు త్వరితంగా వసూలు చేయాలి

– ఎంపీడీవో స్వరూపరాణి –



పంగులూరు, మేజర్‌న్యూస్: పంగులూరు గ్రామ పంచాయతీ నందు గ్రామ ప్రజలకు ఇంటి పన్నులు, యు ఎఫ్ ఎస్ సర్వే , ఐ వి ఆర్ యస్ కాల్స్ పై మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీమతి కె స్వరూప రాణి గారు అవగాహన కార్యక్రమం నిర్వహించారు, ఈ నెల 15 వ తేదీ నాటికి ఇంటి పన్ను వసూలు 100% పూర్తి చేయాలని అదే విధముగా ఐ వి ఆర్ యస్ కాల్స్ వచ్చినప్పుడు గ్రామములో ఇంటింటికి చెత్త సేకరణ, శానిటేషన్ యాక్టివిటీస్ సక్రమముగా జరుగుతున్నట్లుగా స్పందించాలని ఎంపీడీవో స్వరూప రాణి తెలిపారు. అదే విధముగా ప్రస్తుతం చేస్తున్నటువంటి సర్వేలను నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. అదే విధముగా మండలములోని ఎంపీడీవో స్వరూప రాణి , డిప్యూటీ ఎంపీడీవో సుమంత్, 21 గ్రామ పంచాయితీలను ఇంటి పన్ను వసూలు , యు ఎఫ్ ఎస్ సర్వే, అక్షర ఆంధ్ర సర్వేలను సమర్ధవంతంగా పనితీరు నిమిత్తం నిరంతర పర్యవేక్షణ చేయుచున్నారు.

## రైతులకు క్యాబ్ తరహాలో కిసాన్ డ్రోన్స్



టంగుటూరు మేజర్‌న్యూస్: మండలంలోని కాకుటూరు వారి పాలెం, జమ్ములపాలెం గ్రామాలలో బుధవారం జరిగిన పొలం పిలుస్తుంది కార్యక్రమంలో ఒంగోలు ఒంగోలు సహాయ వ్యవసాయ సంచాలకులు ఉషారాణి పాల్గొని రైతులకు క్యాబ్ తరహాలో డ్రోన్స్ ప్రయోజనాలు గురించి వివరించారు. అలాగే ఫార్మర్ రిజిస్టర్ వలన రైతులు కు కలిగే ప్రయోజనాలు తెలిపారు. అనంతరం డ్రోన్‌కు సంబంధించిన గోడ పత్రాలను రైతులకు అవగాహన కల్పించే ఉద్దేశంతో ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి డి.యుగంధర్ రెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారులు రామకృష్ణారెడ్డి, వెంకటేశ్వర్లు, గ్రామ సహాయకులు ప్రభాకర్, ప్రియాంక, మెహరున్నీసా రైతులు పాల్గొన్నారు.

# ఘంటసాల గానం అజరామరం: డాక్టర్ మద్దాలి



చీమకుర్తి, మేజర్‌న్యూస్: ఘంటసాల సినీ ప్రేక్షకుల హృదయాలలో చిరస్మరణీయంగా నిలిచిపోయారని, ఘంటసాల గానం అజరామరం అని ఘంటసాల విగ్రహ నిర్వాహకులు, శ్రీ అభయ కలరాధన సాంస్కృతిక సాహిత్య సేవా సంస్థ, శ్రీ అభయ సేవ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ మద్దాళి మాధవరావు పేర్కొన్నారు. బుధవారం చీమకుర్తి పట్టణంలోని పోలీస్ స్టేషన్ వద్ద ఘంటసాల విగ్రహం వద్ద ఘంటసాల 52వ వర్ధంతిని ఘనంగా జరిపారు. ఆయన విగ్రహానికి పలువులు పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ మద్దాలి మాధవరావు మాట్లాడుతూ ఘంటసాల సినీ రంగ ప్రస్తానాన్ని కొనియాడారు. ఘంటసాల వర్ధంతిని పురస్కరించుకొని నిర్వహించిన పాటల పోటీలలోని విజేతలు వరుణ్ తేజ, పి.రిషికేష్, ఎన్.సుస్మిత, వి.ప్రత్యుష,ఎన్, ప్రియాంకలకు బహుమతుల అందజేసీ 200మంది విద్యార్ధులకు పండ్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా కరిచేటి శివయ్య, పాఠశాల వ్యాము ఉపాధ్యాయులు జి కోటేశ్వరరావు మరియు కే వెంకట్, కోటి రెడ్డిని ఘంటసాల విగ్రహ నిర్వాహకులు డాక్టర్ మద్దాళి మాధవరావు చేతుల మీదగా ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కార్ల యూనియన్ నాయకులు, బ్రాహ్మణ సోదరులు, కళాభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వారోత్సవ వేడుకలు



నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని ఉప్పుగుండూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వారోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ రంగనాయకులు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ఎంఈఓలు రవికుమార్, ఇవి రమణయ్య ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, క్రీడా పోటీలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. విజేతలకు అతిథులు బహుమతులు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో కాలేజీ దాత అమర కృష్ణమూర్తి కుమారుడు అమరా రాఘవేంద్రరావు, సామాజిక సేవా కార్యకర్త తేలగతోటి సామ్యూల్, కాలేజీ కమిటీ సభ్యులు కొంజేటి సురేష్, మాదాసి రాంబాబు, ప్రభుత్వ డిగ్రీ కాలేజీ అధ్యాపకురాలు యామిని అమ్మాజీ, జడ్.పి.హెచ్.ఎస్ హెచ్ఎంఎస్ కృష్ణవేణి, రవికుమార్ విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ లక్ష్యాలను పూర్తిచేయాలి: ఎంపిడిఒ



సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సర్వేలను సకాలంలో పూర్తిచేసి ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా సచివాలయ సిబ్బంది పనిచేయాలని ఎంపిడిఒ బ్రహ్మయ్య అన్నారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో అధికారులు, సచివాలయ సిబ్బందితో సమావేశం నిర్వహించిన యంపీడీఓ మాట్లాడుతూ ప్రభుత్వం సమగ్ర కుటుంబసర్వే, ఇంటిపన్ను వసూలు, సామిత్వా సర్వేలను సమన్వయంగా అందరూ కలిసి పూర్తి చేయాలని అదేవిధంగా ప్రభుత్వం పంపిస్తున్న ఐవిఆర్ఎస్ సందేశాలపై గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు .అనంతరం ఉపాధి సిబ్బంది, సామాజిక తనిఖీ బృందాలతో సమావేశం నిర్వహించి ప్రస్తుతం మండలంలో ఆర్థిక సంవత్సరానికి సంబంధించి సామాజిక తనిఖీ బృందాలు సమాచారం సేకరిస్తున్నట్లు సమగ్ర సమాచారాన్ని ఉపాధి సిబ్బంది సీఆర్పీలకు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# కొత్తపాలెం, జడ్.మేకపాడులో పొలం పిలుస్తుంది

పొన్నలూరు, మేజర్ న్యూస్: పొన్నలూరు మండలంలోని కొత్తపాలెం మరియు జడ్.మేకపాడు గ్రామాలలో మండల వ్యవసాయాధికారి వి. రాము ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో రాము మాట్లాడారు. కంది పంట కొనుగోలు కేంద్రాలలో అమ్ముకొనుటకు సంబంధిత రైతు సేవా కేంద్రాలలో పేర్లు నమోదు చేసుకోవాలని తెలిపారు. మరియు పొలం వున్న రైతులందరూ తప్పనిసరిగా మీ ఆధార్ మరియు పట్టాదారు పాసు పుస్తకం ద్వారా రైతు సేవా కేంద్రంలో గ్రామ వ్యవసాయ సహాయకులు ద్వారా ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకొన్నచో మీకు ఒక రైతు యూనిక్యూ నెంబర్ వస్తుంది అని తద్వారా రాబోయే రోజుల్లో వ్యవసాయ శాఖలో అన్నీ పథకాలకు అర్హులు అవుతారని తెలియజేసారు, ప్రస్తుతం రైతులకు క్యాబ్ బుకింగ్ తరహాలో వ్యవసాయ యంత్రసేవలు ఎప్పుడైనా, ఎక్కడైనా ఆంధ్రప్రదేశ్ అంతటా పొలంలో వ్యవసాయ యంత్రాలు అద్దెకు అందుబాటులో ఉంచడం కోసం ఒకే యాప్‌లో అనగా రైతు లేదా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఉబెరైషన్ ఆఫ్ ఫార్మ్ మెషినరీ అనే యాప్ అందరికీ అందుబాటులో ఉందని కావున రైతులు అందరూ యాప్‌లో నమోదు చేసుకోవాలని తెలియజేసారు, ఫై కార్యక్రమంలో పొన్నలూరు వ్యవసాయ విస్తరణఅధికారి ఇ.సుధీర్ కుమార్, కే. అగ్రహారం గ్రామ వ్యవసాయ సహాయకులు ఎం.కిషోర్ బాబు, కోటపాడు గ్రామ వ్యవసాయ సహాయకులు కే.మధు, బహుళ విస్తరణ అధికారి కే. స్వర్ణ మరియు రెండు గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## మహాశివరాత్రి ఏర్పాట్లు పరిశీలించిన అసిస్టెంట్ కమిషనర్

లింగసముద్రం, మేజర్‌న్యూస్: మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా మండలంలోని మొగిలిచర్ల గ్రామంలోని దత్తాత్రేయస్వామి దేవాలయం వద్ద ఏర్పాట్లను దేవాదాయ ధర్మాదాయ శాఖ, ప్రకాశం జిల్లా సహాయ కమీషనర్ పానకాలరావు పరిశీలించారు. బుధవారం ఆయన మొగిలిచర్ల వచ్చి దత్తాత్రేయ స్వామిని ప్రత్యేక పూజలు చేసి స్వామివారిని దర్శించుకున్నారు. శ్రీ దత్తాత్రేయ స్వామి దర్శనానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం చేయుచున్న ఏర్పాట్లను పరిశీలించి వాళ్ళ సూచనలు సలహాలు ఇచ్చారు..భక్తుల రాక పోకలకు త్రాగునీటి సౌకర్యం ఏర్పాటు గురించి సూచనలు చేశారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా తీసుకోవలిసిన జాగ్రత్త ల గురించి శ్రీ దత్తాత్రేయ స్వామి మందిర వ్యవస్థాపక ధర్మకర్త పవని నాగేంద్రప్రసాద్‌కు పలు సూచనలు చేసారు. వారి వెంట కందుకూరు దేవాదాయ ధర్మాదాయ శాఖ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ వున్నారు.

## శివరాత్రికి ప్రతిష్ట బందోబస్తు : డిఎస్పీ

లింగసముద్రం, మేజర్‌న్యూస్: మహాశివరాత్రి సందర్భంగా లింగసముద్రం, మొగిలిచర్లలో జరిగే తిరుణాలకు ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రతిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేస్తామని కందుకూరు డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ బాలసుబ్రహ్మణ్యం చెప్పారు. బుధవారం ఆయన మొగిలిచర్ల దత్తాత్రేయ స్వామి దేవాలయమును, లింగసముద్రంలోనే తిరుమనిశెట్టి కోటయ్య సమాధి వద్దా శివరాత్రి ఏర్పాట్లను పరిశీలించారు. మొగిలిచెర్ల శ్రీ దత్తాత్రేయ స్వామి మందిరం సందర్శించి.. మహాశివరాత్రి కి భక్తులకు క్యూ లైన్ లు ఏర్పాటు చేయాలని చెప్పారు. వాహన పార్కింగ్ మరియు ట్రాఫిక్ సజావుగా సాగడానికి తీసుకోవలసిన జాగ్రత్తల గురించి తగు సూచనలు వ్యవస్థాపక ధర్మకర్త పవని నాగేంద్ర ప్రసాద్ మరియు ఆలయ సిబ్బందికి వివరించారు. ఈయన వెంట ఎస్సై రాంబాబు ఉన్నారు.

## శివరాత్రికి 30 ప్రత్యేక బస్సులు

లింగసముద్రం, మేజర్‌న్యూస్:మహాశివరాత్రి సందర్భంగా భక్తుల సౌకర్యార్థం లింగసముద్రం మొగిలిచర్లకు 30 బస్సులను నడుపుతున్నామని కందుకూరు డిపో మేనేజర్ ఆర్. శ్రీనివాసులు చెప్పారు. బుధవారం ఆయన లింగసముద్రం కోటయ్య సమాధి వద్ద, మొగిలిచర్ల దత్తాత్రేయ స్వామి దేవాలయం వద్ద బస్సులు నిలిపే స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంగమేశ్వరంకు 5 పాకల బీచ్ ఫెస్టివల్ కు –5 బస్సులను కందుకూరు డిపో నుండి వేయడం జరిగిందని తెలిపారు. స్త్రీ శక్తి పథకం అమల్లో ఉన్నందున భక్తులు ఎక్కువ సంఖ్యలో తిరునాళ్లకు వచ్చే అవకాశం ఉన్నందున బస్సుల సర్వీసులను పెంచామన్నారు. భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటే సర్వీసులు పొడిగించే అవకాశం ఉంటుందని చెప్పారు. అనంతరం ఆయన ఎస్ఐ రాంబాబును కలిసి ట్రాఫిక్ వివరాలను చర్చించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ శ్యామ ప్రసాద్,సిబ్బంది రమేష్,మల్లిఖార్జున ఉన్నారు.

## డ్రైనేజీ పనుల పరిశీలన

కనిగిరి, మేజర్‌న్యూస్: కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని 3, 5వ వార్డులలో కొత్తగా చేపడుతున్న డ్రైనేజీ నిర్మాణ పనులను పట్టణ టీడీపీ అధ్యక్షులు షేక్ ఫిరోజ్ మున్సిపల్ అధికారులతో కలిసి బుధవారం పరిశీలించారు. డ్రైనేజ్ నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు పాటించి త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత అధ్యక్షులు అచ్చుల రవి, వార్డు అధ్యక్షులు ఏనుగు శ్రీనివాసులు రెడ్డి, రామ సుబ్బారెడ్డి, నీలిశెట్టి ఆంజినాయుడు, షేక్ మొహమ్మద్ ఖాసీం, కొర్లపాటి నవీన్, నాగ పాతూరు తదితరులు ఉన్నారు.



# ఎమ్మెల్యే మాలకొండయ్యపై అసత్య ఆరోపణలు మానాలి



చీరాల, మేజర్‌న్యూస్: చీరాల నియోజ కవర్గం లో ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను చూసి ఓర్వలేని వైసీపీ నాయకులు నిరాధార ఆరోపణలు చేస్తున్నారని టీడీపీ నాయకులు తీవ్ర స్థాయిలో విమర్శించారు. బుధవారం చీరాల టీడీపీ క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ గత వైసీపీ పాలనలో చీరాలలో ఒక్క రోడ్డు కూడా సరిగా వేయలేదని, మౌలిక వసతులు పూర్తిగా నిర్లక్ష్యానికి గురయ్యాయని ఆరోపించారు. కానీ కేవలం 18 నెలల్లోనే ఎమ్మెల్యే మాలకొండయ్య సుమారు రూ.200 కోట్లకు పైగా నిధులు తీసుకువచ్చి అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతం చేశారని వివరించారు.వైద్య రంగంలో భాగంగా చీరాల ప్రభుత్వ ఆసుపత్రిలో లిక్రిటికల్ కేర్ యూనిట్ నిర్మాణానికి రూ.23.75 కోట్లుమంజూరు చేసి పనులు ప్రారంభించినట్లు తెలిపారు. మున్సిపల్ పరిధిలో సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థలు, అంతర్గత రహదారుల అభివృద్ధికి రూ.36.14 కోట్లు,గ్రామీణ రహదారుల నిర్మాణం, మరమ్మతులకు రూ.27.90 కోట్లు కేటాయించారని వెల్లడించారు. జల్ జీవన్ మిషన్ కింద రూ.12.20 కోట్లు మంజూరై తాగునీటి సదుపాయాల విస్తరణ జరుగుతోందని తెలిపారు. APIIC గ్రాంట్ కింద రూ.4.71 కోట్లు మంజూరై పారిశ్రామి కాభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మించాల సాంబశివరావు, ఏ.యం.సి చైర్మన్ కౌత్రపు జనార్ధన్ రావు, నాసిక వీరభద్రయ్య కౌన్సిలర్స్ సల్లూరి సత్యానందం,రాష్ట్ర గిరిజన నాయకులు మల్లి రామకృష్ణ, గొట్టిపాటి ఎబినైజర్, మల్లెల లలిత, కీర్తి వెంకట్రావు, గొట్టిపాటి ఎడ్విన్, కోటి దాసు, పండ్లూరి శరత్, ఉప్పులూరి విజయభాస్కర్ రెడ్డి, అప్పల శ్రీనివాసరెడ్డి, దుడ్డు సైమన్, గంజి పురుషోత్తం, గుగ్గిలం లలిత, దర్శి నాగేంద్రమణి, తెలగతోటి ప్రేమకుమారి, దోగుబర్తి బాలకృష్ణ, దుడ్డు మహేంద్ర, కట్టెం వంశీ, వల్లెపు వేణు, కోటి మోహన్, పిక్కి నారాయణ, బుర్ల రాం బాబు, పులి వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సమాఖ్య కార్యనిర్వాహక సమావేశం



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: భట్టిప్రోలు మండల మహిళల సమాఖ్య కార్యనిర్వాహక సమావేశం కార్యదర్శి కట్టా జ్యోతి అధ్యక్షతన బుధవారం మండల పరిషత్ కార్యాలయ సమావేశం హాలు నందు సమావేశం నిర్వహించారు. సమావేశం లో ఏపిఎం శ్రీమన్నారాయణ మాట్లాడుతూ ప్రాజెక్టు ప్రాధాన్యతా అంశాలు అయిన ఎస్ హెచ్ జి బ్యాంకు ఋణాలు,స్త్రీనిధి ఋణాలు,ఉన్నతి ఋణాలు,సామాజిక పెట్టుబడినిధి మరియు జీవనోపాధి ఋణాలు లక్ష్యాలకు అనుగుణంగా పంపిణీ జరగాలన్నారు.అలాగే అక్షర ఆంధ్రా, సంస్థాగత నిర్మాణం లో క్రమం తప్పకుండా చిన్నసంఘాలు,గ్రామ సంఘాల సమావేశాలు నిర్వహించాలన్నారు.పుస్తక నిర్వహణ,అజివిక,వీ పి ఆర్ పి, లోకస్,జండర్,ఈ నారీ,సిఆర్పి లు మొదలగు కార్యక్రమాల గురించి సమీక్షించి వివరించారు. కార్యక్రమంలో సిసి లు,మండల సమాఖ్య కార్యనిర్వాహక సభ్యులు,వివో ఏ లు పాల్గొన్నారు.

## యూటీఎఫ్ ప్రాంతీయ మండలాల సమావేశం

గిద్దలూరు, మేజర్‌న్యూస్: యూ.టీ.ఎఫ్ ప్రాంతీయ మండలాల సమావేశాన్ని గిద్దలూరు డివిజన్ కార్యాలయంలో జిల్లా కార్యదర్శి డాక్టర్ మొర్రి పిచ్చయ్య అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా జిల్లా గౌరవాధ్యక్షులు ఐ.వి.రామిరెడ్డి, జిల్లా అధ్యక్షులు ఖాజా రహంతుల్లా, ప్రధాన కార్యదర్శి ఓ.వీ. వీరారెడ్డి హాజరయ్యారు. ఈ సమావేశంలో రాష్ట్ర కౌన్సిలర్ పి.రమణారెడ్డి, జిల్లా కార్యదర్శి వి.మాధవి దేవి, కుటుంబ సంక్షేమ డైరెక్టర్ వేమయ్య, జిల్లా సిపిఎస్ కన్వీనర్ ఆవులరాజు, రాచర్ల, కామరోలు, గిద్దలూరు మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రామచంద్రారెడ్డి, బాల వెంకటేశ్వర్లు, రఘురాం, రంగారెడ్డి, వెంకటేశ్వర్లు, కృష్ణారెడ్డి, గిద్దలూరు మండల గౌరవ అధ్యక్షులు ఈ.రమణారెడ్డి, సీనియర్ నాయకులు సత్యనారాయణ రెడ్డి, రంగారెడ్డి, జయచంద్రారెడ్డి, మండల కమిటీ బాధ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బోర్డులో మార్కాపురం జిల్లాగా మార్పు చేయని అధికారులు




బేస్తవారిపేట, మేజర్‌న్యూస్: మండలం లోని గ్రామాలలోని ప్రభుత్వ కార్యాలయాలలో బోర్డులపై మార్కాపురం జిల్లాగా నేటికీ మార్చ లేదు. బేస్తవారిపేటకు ఐదు కిలోమీటర్ల దూరంలో ఉన్నటువంటి పూసలపాడు స్వర్ణ సచివాలయంగా మార్పు చేయకపోవడంతో పాటు గత 42 రోజులుగా ప్రకాశం జిల్లా అని బోర్డులపై ప్రజలకు దర్శనమిస్తున్నాయి. బేస్తవారిపేట మండలంలోని పలు ప్రభుత్వ కార్యాలయాలపై మార్కాపురం జిల్లాగా పేర్లు మార్చకపోవడం ఆయా ప్రభుత్వ కార్యాలయం లో విధులు నిర్వహించే అధికారుల అలసత్వా నికి అద్దం పడుతోంది. గత నెల జనవరి ఒకటో తేదీన అప్పుడు ఇంచార్జ్ కలెక్టర్‌గా బాధ్యతలు తీసుకున్న కలెక్టర్ రాజబాబు మార్కాపూర్ జిల్లాలోని అన్ని మండలాల మరియు ప్రభుత్వ కార్యాలయాలలో ప్రకాశం జిల్లాను తొలగించి మార్కాపురం జిల్లా పేరు నమోదు చేయాలని ఆదేశాలు జారీచేసి42 రోజులైనప్పటికీ ఇప్పటికీ కొందరు ప్రభుత్వ అధికారులు మార్కాపురం జిల్లాగా పేరు మార్చకుండా ప్రకాశం జిల్లా గానే ప్రభుత్వ కార్యాలయ పై పేర్లు దర్శనమిస్తుండడంతో ప్రజలు ఓకింత ఆశ్చర్య వ్యక్తం చేస్తున్నారు. జిల్లా అధికారులు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినప్పటికీ ఇక్కడ అధికారులకు ఎందుకు పట్టించుకోవడం లేదు ఆ అధికారులకే తెలియాలి. ఇప్పటికైనా మండలంలోని ప్రభుత్వ అధికారులు స్పందించి తమ కార్యాలయాల ఉన్న బోర్డులపై ప్రకాశం జిల్లా ఉన్నటువంటి పేరును తొలగించి కొత్త జిల్లా అయినటువంటి మార్కాపురం జిల్లాగా మార్చాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## ఎమ్మెల్యే వ్యాఖ్యలకు వైసిపి నేతల ప్రతిస్పందన



చీరాల, మేజర్‌న్యూస్: చీరాల నియోజకవర్గంలో ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య ఇటీవల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులపై అసభ్య పదజాలంతో వ్యాఖ్యలు చేసిన సందర్భంలో, పార్టీ కౌన్సిలర్లు మరియు నాయకులు కఠినంగా స్పందించారు. ఎమ్మెల్యే మాలకొండయ్య "అభివృద్ధి పనులు చేశాను" అని చెప్పినప్పటికీ, నిజమైన అభివృద్ధి పనులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలే చేపట్టినవని వారు స్పష్టం చేశారు.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు పేర్కొన్నారు, చీరాల నియోజకవర్గంలోని ఆటోనగర్ ప్రాంతంలో రోడ్ల నిర్మాణం, హ్యాండ్లూమ్ పార్క్ భూమి రక్షణ, మున్సిపాలిటీలో కరెంట్ పోల్స్ నిర్మాణం వంటి అభివృద్ధి కార్యక్రమాలు సుమారు రూ.9 కోట్ల వ్యయంతో మాజీ ఎమ్మెల్యే కరణం బలరామ కృష్ణమూర్తి, కరణం వెంకటేష్ బాబు నేతృత్వంలో పూర్తి చేయబడ్డాయని. వారు అభివృద్ధిపై వ్యక్తిగత విమర్శలు చేయడం మానుకుని నిజమైన పనుల విషయాన్ని ప్రజలకు వివరించాలని ఎమ్మెల్యే మాలకొండయ్యకు సూచించారు. నియోజకవర్గంలో ఇసుక అక్రమ రవాణా, రేషన్ బియ్యం పంపిణీ, సంక్రాంతి సందర్భంగా కోడిపందాలు, జూదం నిర్వహణ వంటి కార్యక్రమాలు జరుగుతున్నాయని షికార్లు పుకార్లు చేస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వార్డు కౌన్సిలర్లు పాల్గొన్నారు. ముఖ్యంగా యాతం మేరీ బాబు, బత్తుల అనిల్, గుంటూరు ప్రభాకర్, గవిని శీను, వాసిమళ్ళ వాసు, కావూరి రమణారెడ్డి, చిరంజీవి, గోసాల అశోక్, చీమకుర్తి బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# బాపట్ల క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులుగా అంకమ్మచౌదరి



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులుగా అంకమ్మ చౌదరిని కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారని బాపట్ల క్రికెట్ అసోసియేషన్ సీనియర్ సలహాదారులు గంట అంజిబాబు బుధవారం తెలిపారు. పట్టణంలోని క్రికెట్ అసోసియేషన్ కార్యాలయంలో క్రికెట్ అసోసియేషన్ ఎన్నికలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాపట్ల క్రికెటర్ అసోసియేషన్ గత పాలకవర్గ కమిటీ కాలపరిమితి ముగిసినందున నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగిందన్నారు. నూతన కమిటీలో ప్రెసిడెంట్ ఎర్ర అంకమ్మ చౌదరి, వైస్ ప్రెసిడెంట్ బీ.జేరామ్ రెడ్డి ,సెక్రటరీ బిల్లా స్టాండ్లీ విమల్ కుమార్, జాయింట్ సెక్రెటరీ ఎలవల నరేష్ ,ట్రెజరర్ అబ్దుల్ కరీం అదేవిధంగా బాపట్ల క్రికెట్ అసోసియేషన్కు గౌరవ అధ్యక్షులుగా బందా బాబు, సిహెచ్ రోశయ్యలో తో పాటు సభ్యులుగా పఠాన్ రాజేష్, ఎం శ్రీనివాసరావు ,కొత్త వెంకట రావు, కొమరోలు శ్రీనివాసరావుని కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. అనంతరం ప్రెసిడెంట్ అంకమ్మ చౌదరి మాట్లాడుతూ బాపట్ల క్రికెట్ అసోసియేషన్ బలోపేతనానికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తానన్నారు బాపట్ల జిల్లాలో యువ క్రికెట్ క్రీడాకారుల అభివృద్ధికి కమిటీ సభ్యులందరూ తమ వంతు కృషి చేస్తామని ఆయన తెలిపారు. గత కమిటీ ఆధ్వర్యంలో యువ క్రీడాకారుల కోసం నెట్ ప్రాక్టీస్ నిమిత్తం గ్రౌండ్ కేటాయించడం జరిగిందన్నారు. స్థలాన్ని కేటాయించిన బాపట్ల శాసనస భ్యులు వేగేసిన నరేంద్ర వర్మ, ఎంపీ తెన్నేటి కృష్ణ ప్రసాద్ ,కలెక్టర్ వినోద్ కుమార్ లకు మా నూతన కమిటీ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నూతనంగా ఎంపికైన బాపట్ల క్రికెట్ అసోసియేషన్ సభ్యులకు ప్రజా ప్రతినిధులు,సీనియర్ క్రికెట్ క్రీడాకారుల సలహాలు, సహకారాలు, అందించాలని ఆయన కోరారు.

## ఎల్ఈడి లైట్లు తొలగించి ప్రమాదాలను నివారించండి: ఆర్టీవో నాగలక్ష్మి



ఉలవపాడు, మేజర్‌న్యూస్: కందుకూరు ప్రాంతీయ రవాణా శాఖ అధికారిణి టీవీ నాగలక్ష్మి ఉలవపాడు పోలీసు స్టేషన్ వద్ద డ్యాజిలింగ్ లైట్స్ పై ప్రత్యేక తనిఖీ బుధవారం నిర్వహించారు.ఆర్టీ సీ హైర్ వెహికల్స్ 6, ఆటో రిక్షాలు 8, మోటార్ సైకిల్స్ 6, స్కూల్ బస్సులు-1 ఎల్జీవీ గూడ్స్ వాహనములు-1 ఎల్ ఈడి లైట్స్ వల్ల జరిగే ప్రమాదాల గురించి వివరించి వా టిని తొలగించడం జరిగింది. ఆర్టీవో మాట్లాడుతూ వాహ నాలపై ప్రమాదకరమైన నిబంధనలకు విరుద్ధమైన హై ఇంటెన్సిటీ ఎల్ఈడి లైట్లు అమర్చుకున్న వాహనాలు ఇతరులకు ఇబ్బంది కలిగించే తీవ్రమైన కాంతి అనధి కారిక ఫాగ్ లైట్లు, సవరించిన హెడ్లైట్లు చట్ట విరుద్ధమని తెలిపారు. బ్లూ లేదా తీవ్రమైన వైట్ లైట్లు నిషేధించబడ్డాయని తెల్లటి లేదా పసుపు రంగులో లైట్లు మాత్రమే చట్టబద్ధమని,మోటార్ వాహనాల చట్ట ప్రకారం నిబంధన లకు విరుద్ధంగా ఫాగ్ లైట్లు, వైట్ లైట్లు వాడకంపై 5 వేల రూపాయల వరకు జరిమానా విధించవచ్చని తెలిపారు. ఎదురుగా వచ్చే వాహందారులకు ఇబ్బంది కలగకుండా ప్రమాదాలు నివారించడం కోసమని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్ఐ జి.సుబ్బారావు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# 'స్వచ్ఛ సర్వేక్షణ్‌లో కనిగిరిని ప్రథమస్థానంలో నిలపాలి'




కనిగిరి, మేజర్‌న్యూస్: కేంద్ర ప్రభుత్వం నిర్వహించే దేశవ్యాప్త స్వచ్ఛ సర్వేక్షణ్ పోటీలో కనిగిరి పురపాలక సంఘం మొదటి ర్యాంకు సాధించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మునిసిపల్ కమీషనర్ పర్వతనేని శ్రీధర్ అన్నారు. బుధవారం కనిగిరి పురపాలకసంఘము కార్యాలయంలో స్వచ్ఛ ఆంధ్ర కార్పోరేషన్ వారు నియమించిన ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ లోకల్ గవర్నమెంట్ నాలెడ్జ్ పార్ట్నర్ వారు ఘన వ్యర్థాలపై సామర్థ్యాల పెంపుపై శానిటరీ సెక్రెటరీలు, మెప్మా స్వయం సహాయక సంఘాల సభ్యులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కమీషనర్ పి.శ్రీధర్ మాట్లాడుతూ ఘన వ్యర్థాల నిర్వహణ పురపాలకసంఘములో ఎంతో కీలకమైనదన్నారు. శిక్షణ పొందిన వారు తమ పరిధిలోని వార్డులలో తడి, పొడి, ప్రమాదకరమైన చెత్తను విభజించడం, ఇంటిలో ఉత్పత్తి అయ్యే తడి చెత్తతో సేంద్రియ ఎరువు తయారు చేయు పద్ధతులపై అవగాహన కల్పించాలన్నారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలను క్షేత్రస్థాయిలో అమలు చేయాలన్నారు. సచివాలయ, మహిళా సంఘాల సభ్యులు, ఆర్పీలు ప్రతి ఇంటిని సందర్శించి స్వచ్ఛ సర్వేక్షణ్‌లో ప్రజలను భాగస్వాములను చేయాలన్నారు. పట్టణ ప్రజలు స్వచ్ఛ సర్వేక్షణ్‌లో భాగస్వాములై ప్రథమ స్థానంలో వచ్చేలా సహకరించాలని కమీషనర్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ లోకల్ గవర్నమెంట్ నుండి రిసోర్స్ పర్సన్స్ వెంకటేశ్వరరావు, దొరసాని, రేవతి శిక్షణ ఇచ్చారు. ఈ సమావేశంలో శానిటరి ఇన్స్పెక్టర్ నాయబ్ రసూల్, హెల్త్ అసిస్టెంట్ చెన్నకేశవ, మెప్మా సి.ఓ రమణమ్మ, సచివాలయ శానిటరీ సెక్రెటరీలు, మునిసిపల్, మెప్మా సిబ్బంది, పొదుపు గ్రూప్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.